విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:228 | ఆదివారం మార్చి 15, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# యుద్ధం వేళ..

## ప్రజల్లో భయం పుట్టిస్తున్నారు:

- యుద్ధం వేళ భయాందోళనలు: పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో భారతీయుల్లో కాంగ్రెస్ అనవసర భయాన్ని పుట్టిస్తోందని, జాతీయ ప్రయోజనాల విషయంలో ఆ పార్టీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మోదీ ధ్వజమెత్తారు.
- ప్రభుత్వ భరోసా: యుద్ధ ప్రభావం దేశ పౌరులపై పడకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని, కానీ కాంగ్రెస్ మాత్రం ప్రజలను భయపెట్టి తనను వేధించాలని చూస్తోందని ఆయన విమర్శించారు.
- బయటి శక్తుల ప్రభావం: భారత అభివృద్ధిని ఓర్వలేని శక్తుల చేతుల్లో కాంగ్రెస్ ఒక "కీలుబొమ్మ"గా మారిందని ప్రధాని ఆరోపించారు.

ప్రజల్లో భయం పుట్టిస్తున్నారు:



2లో..

# ఆ రెండు 'ఎల్పీజీ' నౌకలు హర్మూజ్ దాటాయి - కేంద్రం



హర్మూజ్ జలసంధికి ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా.. ఈ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు శనివారం ఉదయం సురక్షితంగా హర్మూజ్ జలసంధిని దాటాయని భారత ప్రభుత్వం వెల్లడించింది. 'శివాలిక్', 'నందాదేవి' పేరు గల నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టుల వైపు వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్‌కుమార్ సిన్హా వెల్లడించారు. ఈ నౌకల్లో సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉందని, మార్చి 16 లేదా 17వ తేదీన ఇవి భారత్‌కు చేరుకునే అవకాశం ఉందన్నారు.పేజి 2లో ▶

- సురక్షితంగా నౌకల ప్రయాణం: భారత జెండా ఉన్న రెండు ఎల్పీజీ నౌకలు, 'శివాలిక్', 'నందాదేవి' శనివారం ఉదయం హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి.
- గ్యాస్ నిల్వలు: ఈ రెండు నౌకల్లో కలిపి సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉంది. ఇవి మార్చి 16 లేదా 17వ తేదీ నాటికి గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టులకు చేరుకోనున్నాయి.

# గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు

- కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు
- మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ
- కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు
- సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి
- వంట గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు
- ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకూ ప్రాధాన్యం
- రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు
- బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
- వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి
- రాష్ట్ర మంత్రులు కేశవ్, అచ్చెన్నాయుడు, మనోహర్

2లో..



# బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు జీవితం

## దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమం ప్రజాసేవకోసం రాజకీయాల్లోకి రాక భారత రాజ్యాంగం వల్లే ఇది సాధ్యం



ఢిల్లీలో జరిగిన షీ స్పార్క్స్ 2026 ' కార్యక్రమంలో సీతక్క

బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన 'షీ స్పార్క్స్ 2026 ' కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) శనివారం పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాల ను వ్యక్తపరిచారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు.

2లో..



# దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

- గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్
- దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి
- అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ. 23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 22,864 కోట్లతో సిల్చార్–మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, పేజి 2లో ▶

# ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయండి: మంత్రి తుమ్మల

- ధరల పెంపు: తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు టన్ను ఆయిల్‌పామ్ ధర రూ. 12,000 ఉండగా, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి దానిని రూ. 20,000 పైచిలుకు పెంచామని మంత్రి వెల్లడించారు.
- లాభసాటి పంట: ఆయిల్‌పామ్ సాగులో నీటి సమస్య గానీ, మార్కెటింగ్ ఇబ్బందులు గానీ ఉండవని, రైతులు ధైర్యంగా ఈ పంటను వేయాలని ఆయన సూచించారు.



2లో..

# విద్యుత్ వినియోగంలో తెలంగాణ ఆల్ టైమ్ రికార్డ్

హైదరాబాద్: విద్యుత్ వినియోగంలో తెలంగాణ ఆల్ టైమ్ రికార్డు నమోదు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 13న (శుక్రవారం) 341 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగించారు. మరోవైపు భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసిన సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.



# డొమెస్టిక్ సిలిండర్ల కోసం ఆందోళన అవసరం లేదు: మంత్రి ఉత్తమ్



2లో..

- హైదరాబాద్: ఎల్పీజీ సిలిండర్ల పంపిణీలో వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.
- డొమెస్టిక్ సిలిండర్ల పంపిణీలో ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు.

# సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యత :

## హోంమంత్రి అనిత

- సామాన్య భక్తులకు ప్రాధాన్యత: ఆలయ దర్శనాల్లో సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి స్పష్టం చేశారు.
- చందనోత్సవ ఏర్పాట్లు: త్వరలో జరగనున్న చందనోత్సవం, స్వామివారి కల్యాణోత్సవం ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.
- గత ఏడాది 1.20 లక్షల మంది భక్తులు రాగా, ఈసారి ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, అందుకు తగ్గట్లుగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



సింహాచలం: సింహాద్రి అప్పన్నను హోం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న హోంమంత్రికి దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం వేద పండితులు అనితకు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటం,పేజి 2లో ▶

## పోడ్చన్‌పల్లి తండా వద్ద బొమ్మ బొరుసు ఆడుతున్న 10 మంది కేసు నమోదు

### 20,040 నగదు, 10 మొబైల్ ఫోన్లు స్వాధీనం -- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



**మెదక్ జిల్లా, ప్రతినిధి, మార్చి14( జన సముద్రం న్యూస్):-**
మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలం పోడ్చన్‌పల్లి తండా సమీపంలో బొమ్మా బొరుసు ఆడుతున్న 10 మందిని పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా, కొంతమంది వ్యక్తులు జూదం ఆడుతున్నట్లు గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు.

పట్టుబడిన వారిలో మదారి లింగం, జుకంటి బాబు, జిలకర సాయిలు, వడ్డే సాయిలు, బుచ్చం రాజు, షేక్ రఫీ, గోవింద్ ఆంజనేయులు, తాడేపు సంతోష్, బోడ వినోద్, కొమ్ముల అనిల్ ఉన్నారు. వారి వద్ద నుంచి ?20,040 నగదు మరియు 10 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పాపన్నపేట్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ మాట్లాడుతూ, జూదాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జూదం కారణంగా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు సమాజంలో చెడు ప్రభావం పడుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలను కోరారు. అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని ఆయన పేర్కొన్నారు.

## కాలనిలో సమస్యలు తెలుసుకుంటున కౌన్సిలర్.

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



అమనగల్ పట్టణంలోని శనివారం 14వ వార్డులోని ప్రేమ్ నగర్ కాలనీలో ఇంటింటికి నలాల కనెక్షన్ కోసం అక్కడి వార్డు ప్రజలతో మాట్లాడి, పెద్ద లైన్ కనెక్షన్ ఇవ్వాలని కమిషనర్. దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనితో పాటు వార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కౌన్సిలర్ మొక్తల వెంకటయ్య.తోపాటు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్. కూడా ఇందులో పాల్గొని వార్డ్ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అలాగే సీసీ రోడ్ నిర్మాణం గురించి కూడా చర్చించడం జరిగింది. అన్ని సమస్యలు పరిష్కరిస్తామని.తెలిపారు.

## “అడవిని తినేస్తున్న అక్రమ ఇటుక బట్టీలు... మౌనంగా చూస్తున్న ఫారెస్ట్ అధికారులు!”

### అనుమతులు లేకుండా అడవిని నరుకుతూ పచ్చి కర్రలతో ఇటుక బట్టీలు నడిపిస్తున్న వ్యాపారులు

### అనేక వార్తలు వచ్చినా చర్యలు లేవు -- అధికారులపై తీవ్ర అవినీతి ఆరోపణలు

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**






అశ్వాపురం మండల పరిధిలో అనుమతులు లేకుండా నడుస్తున్న అక్రమ ఇటుక బట్టీలు అడవిని బీభత్సంగా నాశనం చేస్తున్నాయి. అడవిలోని పచ్చి చెట్లను విచ్చలవిడిగా నరుకుతూ వాటిని ఇటుక బట్టీలలో ఇంధనంగా ఉపయోగిస్తున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి.స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, అనేక పత్రికల్లో వరుస కథనాలు వెలువడినప్పటికీ ఫారెస్ట్ శాఖ నుంచి ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.అడవిని రక్షించాల్సిన బాధ్యత ఉన్న ఫారెస్ట్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. అక్రమ ఇటుక బట్టీల వ్యాపారులతో కొంతమంది సిబ్బంది కుమ్మక్కై మామూల్ల మత్తులో మునిగిపోయారని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.రోజు రోజుకు అడవిలో పచ్చి చెట్లు నరుకుతూ ఇటుక బట్టీలకు సరఫరా అవుతున్నప్పటికీ ఫారెస్ట్ శాఖ నుంచి ఎలాంటి పర్యవేక్షణ లేదని స్థానికులు అంటున్నారు.

### -- ప్రజల ఆగ్రహం

“అడవిని కాపాడాల్సిన వాళ్లే కళ్లముందు నాశనం జరుగుతున్నా చూస్తూ ఉండటం దారుణం.” “అనుమతులు లేని ఇటుక బట్టీలు ఎలా నడుస్తున్నాయి? ఎవరి ఆశ్రయం ఉంది?” “పత్రికల్లో పదే పదే కథనాలు వచ్చినా అధికారులు స్పందించకపోవడం వెనుక భారీ అవినీతి ఉందనే అనుమానం.” “ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణ చేసి అక్రమ ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలి.”

### ప్రజల డిమాండ్లు

అశ్వాపురం మండలంలో ఉన్న అన్ని ఇటుక బట్టీలపై ప్రత్యేక దర్యాప్తు
అనుమతులు లేని ఇటుక బట్టీలను తక్షణమే మూసివేత.
అడవిని నరుకుతున్న వారిపై క్రిమినల్ కేసులు
నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులపై కఠిన చర్యలు.
అడవిని రక్షించాల్సిన ఫారెస్ట్ శాఖ మౌనంగా ఉంటే... అడవి రక్షణ ఎవరి చేతుల్లో ఉంటుంది? అశ్వాపురం మండలంలో జరుగుతున్న ఈ అక్రమాలపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలనే డిమాండ్ ప్రజల నుంచి బలంగా వినిపిస్తోంది.

## డొమెస్టిక్ సిలిండర్ల కోసం ఆందోళన అవసరం లేదు: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఎల్‌పీజీ సిలిండర్ల పంపిణీలో వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. డొమెస్టిక్ సిలిండర్ల పంపిణీలో ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కమిటీ, జిల్లా స్థాయిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో శనివారం మంత్రి ఉత్తమ్ సమావేశమయ్యారు. తాజా పరిస్థితులపై అసోసియేషన్ ప్రతినిధులు మంత్రితో చర్చించారు. అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 810 మంది ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు, 1.3 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారని చెప్పారు.

“ 28 లక్షల మంది దీపం పథకం కింద ఎల్‌పీజీ వినియోగిస్తున్నారు. 7.5 లక్షల మంది కమర్షియల్ సిలిండర్లు వాడుతున్నారు. ప్రతినెలా డొమెస్టిక్ సిలిండర్లు 58 నుంచి 60 లక్షల సిలిండర్లు వాడుతున్నాం. కమర్షియల్ సిలిండర్ల పంపిణీ కొరత ఉంది. ఎల్‌పీజీ సిలిండర్లు గత కొద్ది రోజులుగా సాధారణం కంటే రెట్టింపు బుక్ అవుతున్నాయి. కమర్షియల్ సిలిండర్లు అవసరమైన సంఖ్యలో రోజుకు కేవలం 20శాతం మాత్రమే పంపిణీ చేయగలుగుతున్నాం. గృహ అవసరాలకు ఎవరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. గతంలో రోజుకు 2.15 లక్షల డొమెస్టిక్ సిలిండర్లు పంపిణీ చేసేవాళ్లం. గత రెండు రోజులుగా 2.3 లక్షలు సప్లై చేస్తున్నాం. గతంలో కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23వేలు డిస్ట్రిబ్యూట్ చేసేవాళ్లం, కానీ, ప్రస్తుతం రోజుకు 6 వేలు మాత్రమే సప్లై చేయగలుగుతున్నాం” అని ఉత్తమ్ వివరించారు.

## ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయండి: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట: రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా వచ్చిన సమయానికి ఆయిల్ పామ్ టన్ను రూ.12వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.20 వేలకు పైగా పెంచామని చెప్పారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని సూచించారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని చెప్పారు. నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహిస్తామన్నారు.

## గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బృందం నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వయ శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పీజీ రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ ప్రధాని నేతృత్వంలో కేంద్రం, గౌరవ సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వదంతులు నమ్మవద్దని కోరారు. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా, నౌకల రవాణాకు ఆటంకం వల్ల సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. అయితే వ్యవస్థల పునరుద్ధరణకు, బలోపేతానికి, కొత్త మార్గాల అన్వేషణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం మార్గదర్శకాలతో రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించి, గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం దేశవ్యాప్త ర్గి÷నైరీలను ఆదేశించిందని, దీనివల్ల ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కుటుంబాలపై ప్రభావం పడకుండా వంట గ్యాస్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. ఆసుపత్రులు, వసతిగృహాల కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గ్యాస్ సిలిండర్లపై కేంద్రం కొన్ని పరిమితులు విధించిందని.. ప్రస్తుతానికి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు, డబుల్ సిలిండర్లు ఉన్నవారికి 32 రోజులకు సిలిండర్ పొందేలా మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. అనవసరంగా ఆందోళనకు గురికావద్దని, కష్టాన్ని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు:విపత్కర పరిస్థితులను లాభార్జన కోసం ఉపయోగించుకోవాలనే తలంపుతో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గౌరవ సీఎం ఆదేశాలతో ప్రత్యామ్నాయాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హోటళ్లు, గ్యాస్ డీలర్లు తదితర అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విపత్కర కాలంలో వివిధ రకాల వినూత్న ఆప్షన్లను ముందుకు తీసుకొస్తున్నారన్నారు. ప్రజల సలహాలు, సూచనలను కూడా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 95 శాతం ఆన్‌లైన్ బుకింగ్‌లు జరుగుతున్నాయని, 88 శాతం వరకు ఓటీపీ ఆధారిత గ్యాస్ సిలిండర్ల డెలివరీలు జరగుతున్నాయని.. ఈ శాతాన్ని పెంచాలని సంస్థలకు సూచించామన్నారు. ఆర్‌టీజీఎస్ తో పాటు కలెక్టర్ల కార్యాలయాల్లోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ వనరులను ఉపయోగించు కోవడంలో భాగంగా పైప్డ్ గ్యాస్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి దార్శనికతతో విజయవాడతో పాటు వివిధ నగరాల్లో విజయవంతంగా నడుస్తున్న పైప్డ్ గ్యాస్ నేడు వరంగా మారాయని పేర్కొన్నారు. నేచురల్ గ్యాస్‌ను సమర్థవంతంగా వినియోగించుకునే విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయం ఇప్పటికే దృష్టిసారించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, డైరెక్టర్ శ్రీవాస్ నుపుర్ అజయ్‌కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, సమన్వయ శాఖల ఉన్నతాధికారులు, చమురు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యత :

మొదటిపేజీ తరువాయి

తీర్థ ప్రసాదాలను హోంమంత్రికి అందజేశారు. త్వరలో జరగనున్న సింహాచలం చందనోత్సవం, వరాహ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణోత్సవం ఏర్పాట్లపై ఆలయ అధికారులు, అర్చకులతో హోంమంత్రి అనిత సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత విలేకరులతో మాట్లాడుతూ, గతేడాది చందనోత్సవంలో సుమారు 1,20,000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు చెప్పారు. ఈ ఏడాది భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. చందనోత్సవం ఏర్పాట్లపై ఈ నెల చివర్లో మంత్రుల బృందం సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## యుద్ధం వేళ.. ప్రజల్లో భయం పుట్టిస్తున్నారు: కాంగ్రెస్‌పై మోదీ ధ్వజం

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో భయాందోళనలు సృష్టించేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం మోదీ అస్సాంలోని సిల్చార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన విపక్షాలపై మండిపడ్డారు. ‘యుద్ధం నేపథ్యంలో దేశ పౌరులపై ప్రభావం పడకుండా ఉండేందుకు మా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇలాంటి కీలక సమయంలో కాంగ్రెస్ బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తుందని భావించాం. కానీ, జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయంలో అది మరోసారి విఫలమైంది. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇలా భయాలు సృష్టించి.. నన్ను వేధించాలని చూస్తున్నారు’ అని మోదీ విమర్శలు చేశారు. భారతదేశ అభివృద్ధిని జీర్ణించుకోలేని శక్తుల చేతుల్లో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిందని ఆరోపించారు. ఈ సందర్భంగా అస్సాం ప్రజలను ఉద్దేశిస్తూ.. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుందన్నారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్ (ూ× ాబఎఎ్‌)లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశం పైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడం తప్ప.. వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

## ఆ రెండు ‘ఎల్పీజీ’ నౌకలు హర్మూజ్ దాటాయి - కేంద్రం

మొదటిపేజీ తరువాయి

దేశంలో ఎల్పీజీ సరఫరాపై ఆందోళన వ్యక్తమవుతోన్న సమయంలో తాజా పరిణామం ఊరట కలిగించే అంశం.

**ఇబ్బందులు లేవు - కేంద్రం**

గృహవినియోగ సిలిండర్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అవసరం లేకున్నా చాలామంది బుకింగ్ చేస్తున్నారని తెలిపింది. బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలని రాష్ట్రాలను కోరామని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొంది. దేశంలో గ్యాస్, ఎల్పీజీ లభ్యతపై ఆందోళనలు నెలకొన్నవేళ.. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పెట్రోలియం శాఖ అధికారులు మీడియా సమావేశంలో వెల్లడించారు.

**రాష్ట్రాలతో మాట్లాడుతున్నాం**

“వాణిజ్య సిలిండర్లను ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో ప్రస్తుతానికి ఇబ్బందులు లేవు. అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్, బిహార్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో వాణిజ్య సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసే వారిపై దాడులు చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో గృహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నాం. సిలిండర్ బుక్ అవడం లేదని చాలామంది ఫిర్యాదు చేస్తున్నారు. బుకింగ్‌కు గ్రామాల్లో 45 రోజులు, పట్టణాల్లో 25 రోజుల కనీస గడువు ఉంది” అని పెట్రోలియం శాఖ అధికారులు పేర్కొన్నారు.

**నౌకా సిబ్బంది సురక్షితమే..**

గల్ఫ్‌లో ఉన్న భారతీయ నౌకలు క్షేమంగానే ఉన్నాయని, వాటిలో ఉన్న భారత సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేవని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. హర్మూజ్ జలసంధిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపింది. భారత నావికుల కుటుంబసభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని వెల్లడించింది.

## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. మోదీని దూషించడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమవుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుంద న్నారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశం పైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడం తప్ప.. వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

## బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు జీవితం

మొదటిపేజీ తరువాయి

విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని 'బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు' అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడం లో మహిళల పాత్ర ఎంతో కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపార వేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక-ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ’ఇందిరా మహిళా శక్తి బజార్’ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

# గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి జోరు -- ప్రజల మధ్య ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

- బి.ఎస్ గుంపులో తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన ౖ మినీ ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభం.
- మణుగూరులో 250 మంది ముస్లిం మహిళలకు 'ఈద్ కా తోఫా'లు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పాల్గొన్నారు. అశ్వాపురం మణుగూరు మండలాల్లో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొని విద్యా అభివృద్ధి, సామాజిక ఐక్యత, ప్రజలతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేశారు.

**గిరిజన పాఠశాలలో రూ.40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన :**
అశ్వాపురం మండలం బి.ఎస్ గుంపు గ్రామంలోని గిరిజన సంక్షేమ ప్రాథమిక మోడల్ స్కూల్లో ఐటిడిఏ సహకారంతో రూ.40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబోయే అదనపు



తరగతి గదుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

**మినీ ఆర్ .ఓ.ప్లాంట్ ప్రారంభం:**
అదే కార్యక్రమంలో రూ.25 వేల వ్యయంతో ఏర్పాటు చేసిన మినీ ౼ా ప్లాంట్ను ఎమ్మెల్యే ప్రారంభించారు.
గ్రామంలోని విద్యార్థులు మరియు స్థానిక ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ ప్లాంట్ ఉపయోగపడుతుందని తెలిపారు.

**రంజాన్ సందర్భంగా 'ఈద్ కా తోఫా'ల పంపిణీ:**



రంజాన్ పండుగను పురస్కరించుకొని మణుగూరు మండలానికి చెందిన 250 మంది ముస్లిం మహిళలకు 'ఈద్ కా తోఫా'లను మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, ఐక్యత, సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అశ్వాపురం మండలం మల్లెమడుగు గ్రామంలో నిర్వహించిన వివాహ వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలు, అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమాల్లో అధికారులు , ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ సంఘాల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పడమటి సోమారం శ్రీ లింగ బసవేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయాన్ని గౌర్రె కాపరుల సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సోము ప్రేమలత రమేష్ కురుమ,తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి,స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. అనంతరం దేవాలయ పూజారి రామ్ సింగ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి,స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# శుభకార్యానికి వచ్చి అనంత లోకాలకు...





- ఆర్టిసి బస్సు ఢీ ముగ్గురు అక్కడికక్కడే మృతి....

**కొల్చారం, మార్చి14**
**(జన సముద్రం న్యూస్ ):-**
బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లి వస్తున్న సమయంలో ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన శనివారం సాయంత్రం కొల్చారం మండలం రాంపూర్ శివారులో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, మృతుల బంధువుల కథనం ప్రకారం హవేలీ ఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన అమృత్ గౌడ్ (50), అతని కుమారుడు రిషి వర్ధన్ గౌడ్ (12), అలాగే అల్లుడు సాయ గౌడ్ (35) కలిసి మండలంలోని రంగంపేట గ్రామంలో శనివారం జరిగిన తమ బంధువు ఇంటి తొట్టెల కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో మెదక్-హైదరాబాద్ 766 డి జాతీయ రహదారిపై రాంపూర్ శివారులో మెదక్ వైపు నుంచి నర్సాపూర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మొహమ్మద్ మోహినుద్దీన్ కేసు నమోదు చేసి, మృతదేహాలను మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం చింతలపల్లె గ్రామంలో ఘనంగా

- ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ

**ఎల్కతుర్తి మార్చి14 (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లె గ్రామంలో నిర్మించిన తొలి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గృహ సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉప యోగకరంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి పథకాలు అమలు కావడం వల్ల పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బుసరి రామారావు, రమహింగే సంతాజీ కుటుంబ సభ్యులు గృహప్రవేశం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, లోలేట చిరంజీవి, అంబీరు, గోపాల్, కుడితాడి మహేందర్ తదితర గ్రామస్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో మొదటిసారిగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం జరగడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అతిథులను గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ ప్రారంభోత్సవం

- లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు బహుకరణ

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో బండిరాల పద్మ పాండు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం ప్రారంభించి వారికి నూతన పట్టు వస్త్రాలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్,ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం బాల్ రెడ్డి,స్టేట్ లీగల్ చైర్మన్ గూడూరు నిఖిల్ రెడ్డి,భువనగిరి అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ బద్దం వాసుదేవ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు



పాలకూరి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ ఈసారపు అచ్చయ్య గౌడ్ మరియు ముఖ్య నాయకులు వనం వనం కొండల్ గౌడ్,కుశంగల దశరథ,దొనకొండ శ్రీనివాస్,వార్డు సభ్యులు బింగి లావణ్య రమేష్,ఈసారపు కృష్ణ గౌడ్,అంకర్ల అశోక్,గొట్టముక్కుల అశోక్ చారి,ఈసారపు రవికుమార్ గౌడ్,ఆంజనేయులు చారి,బండి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన...

**- మెదక్ ఆర్డిఓ రమాదేవి....**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, మార్చి14(జన సముద్రం న్యూస్ ):-**
పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు శనివారం ఆర్డీఓ , రమాదేవి ఎస్ఎస్సి మహేందర్ పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ న్యూ హై స్కూల్, సెయింట్ డాన్ బాస్కో స్కూల్ లను తనిఖీ చేశారు.
పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు.




పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ఇతర అవసరమైన సదుపాయాలు తదితర అంశాలపై అధికారులు అడిగి తెలుసుకోవడం జరిగిందని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు



చేసినట్లు వివరించారు.
అలాగే పరీక్షల నిర్వహణలో నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా తాసిల్దార్ లక్ష్మణ్ బాబు , హెల్త్ క్యాంప్ సిబ్బంది, పోలీస్ సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రికి కొత్త సూపరింటెండెంట్ -- డా. గౌరీ ప్రసాద్‌కు ఘన సన్మానం.

- సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధుల శుభాకాంక్షలు.
- శాలువాతో మర్యాదపూర్వక సన్మానం -- వైద్య సేవలు మరింత మెరుగుపడాలని ఆకాంక్ష.




**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ముత్తినేని గౌరీ ప్రసాద్ ను స్థానిక ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పినపాక నియోజకవర్గ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, లంక మల్లారం గ్రామపంచాయతీ సర్పంచ్ పూణెం రమేష్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 5వ వార్డు సభ్యురాలు కోలపిన్ని మానస, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు వేముల స్వరూప, మైనార్టీ నాయకులు ఎస్.కె. ఇస్మాయిల్ పాషా, అలాగే డాక్టర్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## పినపాకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటన -- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
పినపాక నియోజకవర్గ అభివృద్ధి దిశగా మరో కీలక కార్యక్రమంగా ఆదివారం ఉదయం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు ప్రజల సంక్షేమ కార్యక్రమాలలో



పాల్గొననున్నారు. ఉదయం 9 గంటలకు జానంపేట గ్రామ పంచాయతీలో సీసీ మరియు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రింది రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి.
జానంపేట -- భూపతిరావుపేట రోడ్
జానంపేట -- అమరారం రోడ్
వెంకటేశ్వరపురం -- మల్లారం రోడ్
మల్లారం -- చిన రాజుపేట రోడ్
ఇక అదే రోజు జానంపేట హై స్కూల్ ప్రాంగణంలో ప్రభుత్వ సంక్షేమ పథకం కింద లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు, ఉప సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనామం పిలుపునిచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజలకు చేరువ కావడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటన కొనసాగుతుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# నక్కలపల్లిలో పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం లిసర్పంచ్ మంగళారం యాదయ్య




**మొయినాబాద్,జనసముద్రం న్యూస్ మార్చి 14:**
చేవెళ్ల నియోజకవర్గం.
గ్రామ పరిశుభ్రతే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని నక్కలపల్లి గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య కొనియాడారు. శనివారం నక్కలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులను ఆయన ఘనంగా సన్మానించి, వారికి సానిటరీ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎండను, వానను లెక్కచేయకుండా గ్రామాన్ని రోగాల బారి నుండి కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికులే నిజమైన క్షేత్రస్థాయి యోధులని ప్రశంసించారు. వారి అంకితభావాన్ని గుర్తించి, ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన కోరారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం మరియు రక్షణ కోసం పంచాయతీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి, కరోబార్ నరేందర్, నాయకులు మంగళారం నవీన్, వార్డు సభ్యులు గౌరి శ్రవంతి, మానుక తేజ శ్రీ, కొండ స్వాతి, మంగళారం రవీందర్, బంటు అశ్విని మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు -- వినియోగదారులు అపోహలు నమ్మవద్దు : జిల్లా కలెక్టర్ అంకిత్

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని, గ్యాస్ సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. గ్యాస్ కొరత ఉందన్న వదంతులను ప్రజలు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఐడీఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పౌరసరఫరాలు, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్య, పోలీస్ శాఖలు, వివిధ సంక్షేమ గురుకులాల అధికారులు, ఎల్పీజీ సేల్స్ అధికారులు, జిల్లాలోని గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీల యజమానులతో గ్యాస్ సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ వినియోగదారులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా జరుగుతోందన్నారు. ఆసుపత్రులు, విద్యా సంస్థలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు వంటి అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట్ల అత్యవసర సేవల కోసం అవసరమైన గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.
జిల్లాలో ప్రస్తుతం మొత్తం 26 గ్యాస్ పంపిణీ కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అందులో హెచ్‌పీసీఎల్ -- 14, బీపీసీఎల్ -- 05, ఐఓసీఎల్ -- 07 గ్యాస్ పంపిణీ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 4,69,075 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని వివరించారు. వాటిలో సింగిల్ సిలిండర్ కనెక్షన్లు -- 2,41,175, డబుల్ సిలిండర్ కనెక్షన్లు -- 98,868, దీపం కనెక్షన్లు -- 53,405, సీఎస్ఆర్ కనెక్షన్లు -- 2,465, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) కనెక్షన్లు -- 73,162 ఉన్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ రీఫిల్ బుకింగ్‌కు 45 రోజుల వ్యవధి ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల వ్యవధి అనంతరం మాత్రమే రీఫిల్ బుకింగ్‌కు అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ విషయంపై గ్యాస్ వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు డెలివరీ అథెంటికేషన్ కోడ్ (ణాజ) వస్తుందని, ఆ కోడ్‌ను గ్యాస్ డెలివరీ ప్రతినిధికి తెలిపిన తరువాతే గ్యాస్ సిలిండర్అం దజేయబడుతుందని తెలిపారు గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన చోట్ల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి గ్యాస్ వినియోగాన్ని పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా హోటళ్లు, కమర్షియల్ సంస్థలు గృహ వినియోగానికి కేటాయించిన సబ్సిడీ సిలిండర్లను ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. హోటళ్లు మరియు కమర్షియల్ ప్రాంతాల్లో గ్యాస్ వినియోగం కోసం కమర్షియల్ సిలిండర్లు లేదా ఇతర ప్రత్యామ్నాయ అవకాశాలను వినియోగించేలా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో డిస్ట్రిక్ట్ లెవెల్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్యాస్ సరఫరా ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి గ్యాస్ పంపిణీ కేంద్రం వద్ద అవసరమైతే ఒక వీఆర్‌ఓ, ఒక కానిస్టేబుల్‌ను నియమించి గ్యాస్ డెలివరీలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు . డీలర్లు ప్రతిరోజు గ్యాస్ నిల్వలు, బుకింగ్ స్థితి, డెలివరీ వివరాలు వంటి సమాచారాన్ని ప్రభుత్వానికి అందించాలని సూచించారు.జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణాను అరికట్టేందుకు, ప్రజలకు పారదర్శకంగా గ్యాస్ సిలిండర్లు అందేలా డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్న వ్యాపారాలు చేసే వారికీ అవసరమైన 5కేజీ ల సిలెండర్ లను సప్లై చెయ్యాలన్నారు.ప్రతి వినియోగదారునికి అవసరమైన గ్యాస్ సిలిండర్లు సమయానికి అందేలా డిస్ట్రిబ్యూటర్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూలి గ్యాస్ సరఫరా ప్రక్రియ ప్రజలకు అంతరాయం లేకుండా కొనసాగేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రతి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గ్యాస్ సిలెండర్ల రవాణా సమయం లో జాగ్రత్తలు పాటించాలని, రోజువారీ గ్యాస్ సిలిండర్ల స్టాక్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్యాస్ గోదాముల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు. అధికారుల తనిఖీల సమయంలో ఎవరైనా అడ్డంకులు కలిగించినా లేదా దాడులకు ప్రయత్నించినా వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ప్రజలు గ్యాస్ సరఫరా సంబంధిత ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలు లేదా అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని, ప్రతి వినియోగదారునికి సమయానికి గ్యాస్ సిలిండర్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, పౌరసరఫరాల శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు -- బయ్యారం క్రాస్ రోడ్ వరకు నూతన బీటీ రోడ్డు పనులకు శ్రీకారం.





- **రూ.50 లక్షలతో ఆర్ ఓ బి బీటీ రోడ్డు పనులు ప్రారంభం**
- **ప్రజల సమస్యకు పరిష్కారం చూపిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న మణుగూరు -- భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) మీదుగా బయ్యారం క్రాస్ రోడ్ వరకు ఉన్న ప్రధాన రహదారి పునరుద్ధరణ పనులకు నేడు శ్రీకారం చుట్టారు.
ఈ పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన ఆర్ అండ్ బి శాఖ బీటీ రోడ్డు నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి.

## రోడ్డు అధ్వాన స్థితి -- ప్రజల ఇబ్బందులు

గత కొంతకాలంగా ఈ రహదారి భారీ గుంతలతో ప్రమాదకరంగా మారి వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, పాఠశాల బస్సులు, విద్యార్థులు మరియు బీటీపీఎస్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## ప్రజల విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే

ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయించి రోడ్డు పనులను ప్రారంభించారు.
ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "నియోజకవర్గంలో ప్రజల సౌకర్యం కోసం రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలి" అని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఆర్. అండ్ బి సతీష్, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, 12 టైర్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాటి భిక్షం, అబ్దుల్లా, చూపుడు శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు గురువులకు పాదపూజ





**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మార్చ్ 14**
కల్వకుర్తి వికాస్ టెక్నో హై స్కూల్ లో కన్వెన్షన్ హాల్లో సంస్కార వికాస సాధన యోగ విజ్ఞాన శిబిరం కు ముఖ్య అతిథిగా ఆచార్య రమేష్ గురూజీ. యోగ విజ్ఞాన విద్యార్థులకు సంస్కారం ముఖ్యమని విద్యార్థులకు చదువుపై ఆసక్తిని పెంపొందించడం నైతిక విలువలు నేర్పించడం తల్లిదండ్రులపై గౌరవాన్ని పెంపొందడం పెద్దల పట్ల గౌరవాన్ని పెంపొందడంపై తల్లిదండ్రులకు గురువులకు పాదపూజ కార్యక్రమం యోగ విజ్ఞానంతో ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థి లు తల్లిదండ్రుల కు గురువులకు పాదపూజ లు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లలు పాదపూజలు చేసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వికాస్ టెక్నో హై స్కూల్ కరస్పాండెంట్ టి వెంకటేశ్వర్లు, జి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ ఎన్ రాఘవాచారి, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, కావలి కుమార్,శ్రీను, భవాని, అపర్ణ, నిహారిక, మహాలక్ష్మి,రాజలక్ష్మి,శృతి, మహమ్మదీ,శ్రావణి,టీనా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం,

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 14, 2026 :**
రెవెన్యూ ఉద్యోగులకు క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని శ్రీ ఉషోదయ పాఠశాల మైదానంలో ఆదిలాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలకు మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులకు పని ఒత్తిడి అధికంగా ఉంటుందని, ఒక్కొక్కసారి నిర్ణీత పని వేళలను మించి పని చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ తరుణంలో రెవెన్యూ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడంతో పని ఒత్తిడి నుంచి





ఉపశమనం లభిస్తుందని తెలిపారు. కార్యాలయాలలో పని ఒత్తిడి దృష్ట్యా శారీరక శ్రమ లేకుండా పని చేయడంతో 40 సంవత్సరాల వయసుకే దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉద్యోగులకు శారీరక శ్రమ తప్పనిసరిగా ఉండాలని, నిత్యజీవితంలో వ్యాయామం ఒక భాగంగా పాటించాలని తెలిపారు. అనంతరం ఆర్.బి.హెచ్.వి. పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఏప్రిల్ 16వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ 1, 2 పరీక్ష ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.50 గం॥ల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి 11 గం॥ ల వరకు, ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్ (థియరీ) పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు, మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.30 గం॥ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నక్కలపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు

- **మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన వేడుకలో పాల్గొన్న సర్పంచ్ మంగళరం యాదయ్య, తో పాటు ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్**

**నక్కలపల్లి, జనసముద్రం న్యూస్ మార్చి 13 చేవెళ్ల నియోజకవర్గం**
మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత వైభవంగా, మత సామరస్యానికి ప్రతీకగా జరిగింది. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ముస్లిం సోదరులు ఈ విందును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మంగళరం యాదయ్య, ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో



కలిసి విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో మెలగడం సంతోషకరమని, పండుగలు మనందరి మధ్య ఐక్యతను పెంచుతాయని పేర్కొన్నారు.ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు గ్రామ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించారు,

- **మంచిర్యాలజిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 14, 2026:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ లో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. శుభ్రత పనులు, చెత్త సేకరణ విధానం, కాలువల పరిశుభ్రత తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య





కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని, చెత్త సేకరణ, పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్, త్రాగునీటి సరఫరా, ఇతర అన్ని అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం 10వ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో నస్పూర్, తీగల్ పహాడ్ లలోని జిగ్స్ ఉన్నత పాఠశాల, ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల తీరు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సౌకర్యాల కల్పన, పరీక్షల పర్యవేక్షకులు, స్క్వాడ్, ఇన్విజిలేటర్ల నియామకం, జిరాక్స్ సెంటర్ల మూసివేత, వైద్య శిబిరం, త్రాగునీరు, నిరంతర విద్యుత్ ఇతర అన్ని అంశాలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకకు హాజరైన మల్లగారి శ్రీనివాస్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నెలుట్ల చంద్రవాస్ కుమారుడు శ్రీకాంత్ -దీపిక ల నిశ్చితార్థం వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్.ఈ వేడుకలో రాపర్తి రామకృష్ణ,దేవరకొండ శ్రీనివాస్,లోకదాస్ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 14, 2026:



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎల్ పి జి సిలిండర్లు సరఫరా చేస్తామని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల డి. సి. పి, ఏ .భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గూడూరి, శ్రీనివాసరావు, మంచిర్యాల ఎ సి పి ఆర్. ప్రకాష్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఎల్ పి.జి డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు అవసరానికి సరిపడా అందుబాటులో ఉన్నాయని, సిలిండర్ల బుకింగ్, నిల్వలపై సమీక్షిస్తున్నామని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీలు, గోదాముల వద్దకు వెళ్లకుండా ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని తెలిపారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో వినియోగదారులు డెలివరీ బాయ్ కు ఓ టి పి చెప్పి సహకరించాలని, హోటల్, రెస్టారెంట్లలో వాణిజ్య సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు ఉపయోగించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల విషయంలో ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్ మార్కెట్ లో సిలిండర్లను విక్రయించాలని చూస్తే నిత్యవసరల సరుకుల చట్టం 1955 క్రింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్ పి జి వినియోగదారులు కె వై సి తప్పనిసరిగా చేసుకోవాలని, గ్యాస్ ఏజెన్సీ ల వద్ద, ఆన్ లైన్, గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్, యాప్ లో, గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న ఆర్కెపూడి గాంధీ దంపతులు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 15



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడ లో సీనియర్ నాయకులు జోగిపేట్ భాస్కర్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో బ్రహ్మ శ్రీ వేదమూర్తులైన అరుణ్ గురుస్వామి వారి చేతుల మీదుగా శ్రీ పద్మావతీ అలివేలుమంగా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ద్వజస్తంభ, శిఖర, రాజగోపుర, నరసింహస్వామి యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ వారి సతీమణి శ్రీమతి శ్యామల దేవి

పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పద్మావతీ అలివేలుమంగా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ద్వజస్తంభ, శిఖర, రాజగోపుర, నరసింహస్వామి యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా కన్నుల పండుగ గా జరిగినది అని, వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని, స్వామి వారి కృపా ప్రజలందరి పై ఉంటుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యక్షేత్రంభద్రాద్రిలోనేడే గోదావరి హారతి.

**•ప్రముఖ కళాకారులచే నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయండి భద్రాచలం సబ్ కలెక్టర్ విజ్ఞప్తి.**

జన సముద్రం న్యూస్ మార్చి14 రామావర్ఝుల బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యం లో దివ్య క్షేత్రం భద్రాచలం పుణ్య గోదావరి స్నాన ఘట్టాల వద్ద ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి నదీ హారతి మార్చి 15వ తేదీ ఏకాదశి ఆదివారం నిర్వహిస్తున్నట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ శ్రీ మృనాల్ శ్రేష్ట తెలియజేశారు.. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారుల చేసాయంత్రం 5.30 కి , డా, శ్రీమతి సింధుజ బృందం వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన రాత్రి 7.00 ప్రియా సిస్టర్స్, విద్వాన్ శ్రీమతి షణ్ముఖ ప్రియ, విద్వాన్ శ్రీమతి హరిప్రియ వారిచే కర్ణాటక సంగీత కచేరి జరుగునని, ఐ టి సి సారపాక కళ్యాణి గ్రూప్(భారత్ పోర్ట్ లిమిటెడ్) పూణే మరియు భద్రాద్రి బ్రాహ్మణ పురోహితులు, స్థానిక స్వచ్ఛందసంస్థల, స్థానిక అధికారుల సహాయ సహకారంతో జయప్రదంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమంలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందవలసినదిగా నిర్వాహకులు తెలిపారు.

# కొల్చారం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం... తండ్రి--కొడుకు సహా ముగ్గురు మృతి....

**- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు...**

మెదక్ జిల్లా, ప్రతినిధి, మార్చి14( జన సముద్రం న్యూస్):-





మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను హవేలీఘనపూర్ మండలం బూర్గుపల్లికి చెందిన తండ్రి, కొడుకులు అమృత్ గౌడ్ (51), రిషివర్ధన్ గౌడ్ (13), భూపాతిపూర్‌కు చెందిన సాయి గౌడ్ గా పోలీసులు గుర్తించారు. వీరు రంగంపేట్‌లో జరిగిన శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదం తీవ్రంగా ఉండటంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**•ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**•ఎమ్మెల్యేను కలిసిన బూరుగుపల్లి స్వశక్తి సంఘం మహిళలు**


**•స్వశక్తి సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరిన మహిళలు**



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

మహిళలు అన్ని రంగాల్లో రాణించి రాజకీయ, ఆర్థిక శక్తిగా ఎదగాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామ స్వశక్తి సంఘం మహిళలు శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గంగాధర ప్రజా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో అదనపు స్వశక్తి సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. తాము కోరగానే స్వశక్తి సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు మహిళల కృతజ్ఞతలు తెలిపారు.

# గణితం ద్వారానే మానవ జీవన విధానం కొనసాగుతుంది






**"పై" అనేది ఓ గణిత స్థిరాంకం**

**గణిత ఉపాధ్యాయుడు రాం. రాజయ్య**

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 14 మార్చి

ప్రపంచవ్యాప్తంగా విద్యా రంగంలో ఇంజనీరింగ్, ఆర్థిక శాస్త్రం వివిధ రంగాలలో నేడు (14 మార్చి) పై దినోత్సవం గా జరుపుకుంటున్నామని గణిత ఉపాధ్యాయుడు రాం. రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. పై దినోత్సవం జరుపుకోవడం ఒక ఆనవాయితి గా మారిందని గుర్తు చేశారు. సహచర గణిత ఉపాధ్యాయుడు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూపై అంటే ఒక వృత్త పరిధిని దాని వ్యాసంతో భాగించగా వచ్చే విలువ అని తెలిపారు. ఇది ఒక సమాప్త సంఖ్య దాని దశాంశ రూపం అంతం కాకుండా ఆవర్తనం అవుతూనే ఉంటుంది. సాధారణంగా పై విలువ ను 22/7 లేదా 3.14 గా సూచిస్తాం. అదేవిధంగా గణిత ఉపాధ్యాయురాలు కె. జ్యోతి మాట్లాడుతూ నాటి ప్రాచీన గ్రీకు గణిత శాస్త్రవేత్త ఆర్కెమెడిస్ లను గుర్తు చేస్తూ అనేక గణిత సంబంధిత సూత్రాలలో పై విలువ ని వినియోగిస్తాం అని పేర్కొన్నారు. గణితం లేకుండా సమస్యలను పరిష్కరించలేమని, గణితం ద్వారానే మానవ జీవన విధానం కొనసాగుతుందని తెలిపారు. పాఠశాలలో, విశ్వవిద్యాలయాల్లో గణిత సంఘాలు వృత్తం, గణితం వర్క్ షాపులు, ప్రదర్శనను నిర్వహిస్తాయని తెలిపారు.

# భీమారం పోలీస్ స్టేషన్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 14:




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులకు ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక, కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున భీమారం పోలీస్ స్టేషన్ ఆవరణలో భీమారం ఎస్సై ఏ. రాజేందర్, ఆధ్వర్యంలో, పరిసరాల పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్, కార్యక్రమాన్ని నిర్వహించారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులకు ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక, కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయంలో ఫైళ్ల క్లియరెన్స్, పరిసరాల పరిశుభ్రత, కార్యక్రమాలను చేపట్టటం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ. వెంకన్న, నసీర్, మల్లయ్య, మహేందర్, పాల్గొన్నారు

# డ్రైనేజీ పైప్లైన్ పనులను వెంటనే పూర్తి చేయాలి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 15



కూకట్పల్లి బాలానగర్ డివిజన్ ఇంద్రా నగర్ లో డ్రైనేజీ పైప్ లైన్ పనులు ఆపివేశారు అని తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము అని ఇంద్రానగర్ వాసులు యం.ఎల్. ఎ మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకొనిరాగా ఇంద్రానగర్ లో డ్రైనేజీ పైప్ లైన్ దగ్గర పరిశీలించి వెంటనే పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, తూము శ్రావణ్ కుమార్ , పండాల సతీష్ గౌడ్, వెంకట్ రెడ్డి, గిరి సాగర్, పరుశురాం, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి అంశాలపై సమీక్ష సమావేశం

**గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి**

**-ఎమ్మెల్యే సత్యం**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

గ్రామాల అభివృద్ధికి సర్పంచ్లు, అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. చొప్పదండి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధి హామీ పథకం గురించి, మండలంలో వివిధ అభివృద్ధి అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని, నిధులు తెచ్చే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రావు, ఎంపీవో జగన్మోహన్, గ్రామ సర్పంచ్లు, అధికారులు పాల్గొన్నారు.



# శుభ్‌మన్ గిల్‌కు అత్యున్నత పురస్కారం




భారత క్రికెట్ నియంత్రణ మండలి శుభ్‌మన్ గిల్‌ను 'మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుతో సత్కరించనుంది. శనివారం 'నమన్ అవార్డ్స్ 2026' జాబితాను విడుదల చేసింది. ఇందులో శుభ్‌మన్ గిల్‌కు మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, స్టార్ ఉమెన్ బ్యాటర్ స్మృతి మంధానకు బెస్ట్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు ప్రకటించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవం ఆదివారం, మార్చి 15న జరగనుంది. నమన్ అవార్డులు 2006-07లో ప్రారంభించారు. గత ఏడాది కాలంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రికెటర్లను ఈ అవార్డులతో గౌరవిస్తారు. మెన్స్ కేటగిరీలో ఇచ్చే బెస్ట్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును 'పాలీ ఉమ్రిగర్ అవార్డు' అని పిలుస్తారు. శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం భారత టెస్ట్, వన్డే జట్లకు కెప్టెన్‌గా ఉన్నాడు. గిల్ పాలీ ఉమ్రిగర్ అవార్డును అందుకోవడం ఇది రెండోసారి. 2025 సంవత్సరంలో 9 టెస్టు మ్యాచ్‌ల్లో 983 పరుగులు చేశాడు. గత ఏడాది టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇదే సమయంలో ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 754 పరుగులతో రాణించాడు. ఇవి కాకుండా 11 వన్డేల్లో 490 పరుగులు చేశాడు. మరోవైపు, స్మృతి మంధాన వరుసగా రెండో ఏడాది బెస్ట్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్ అవార్డును అందుకోబోతోంది. మంధాన ఈ గౌరవాన్ని అందుకోవడం ఇది ఐదోసారి కావడం విశేషం. టీ20 వరల్డ్ కప్ 2026కి ముందు వైస్ కెప్టెన్ అయిన శుభ్‌మన్ గిల్‌ను టీ20 జట్టు నుండి తప్పించారు. పేలవమైన ఫామ్ కారణంగా అతడిపై వేటు పడింది. 2025 ప్రారంభం నుండి టీ20ల్లో వరుసగా భారీ ఇన్నింగ్స్‌లు ఆడటంలో గిల్ విఫలమయ్యాడు. దీని ఫలితంగా టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. స్టార్ బ్యాటర్ అయినప్పటికీ, జట్టు ప్రయోజనాలే ముఖ్యం కావడంతో బీసీసీఐ సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ గిల్‌కు అవకాశం ఇవ్వలేదు. కాగా, టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్‌లో భారత్ 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్ జట్టును ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేయడం తెలిసిందే. టీ20 వరల్డ్ కప్ వరుసగా రెండోసారి అందుకున్న జట్టుగా టీమిండియా నిలిచింది. పొట్టి ప్రపంచ కప్‌ను రికార్డు స్థాయిలో మూడోసారి అందుకున్న ఏకైక జట్టుగా భారత్ చరిత్ర లిఖించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ మొదట్లో తడబడిన చివరికి ఆశించిన స్థాయిలో రాణించి టీ20 వరల్డ్ కప్‌ను నిలుపుకుంది. స్వదేశంలో టీ20 వరల్డ్ కప్ నెగ్గిన జట్టుగా భారత జట్టు నిలిచింది.

# ఐపీఎల్ షెడ్యూల్ లో కీలక మార్పు..!




బౌండరీలమోత... సిక్సర్ల వర్షం కురిపించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ షెడ్యూలు విడుదలైంది. డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్ తో ప్రారంభ మ్యాచ్ ఆడబోతోంది. నాలుగు రాష్ట్రాలైన పశ్చిమ బంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాంతో పాటు పుదుచ్చేరి వంటి కేంద్ర పాలిత ప్రాంతంలో ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వేదికల మార్పు చేర్పులతో పూర్తిస్థాయి విడుదల ఖరారు చేయలేకపోయారు. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ప్రాథమికంగా తొలిజాబితాను విడుదల చేసింది. పది వేదికలపై 20 మ్యాచ్ లతో ఆడే విధంగా షెడ్యూలు ఖరారైంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ ఆరంభానికి సమయం ఆసన్నమైంది. దీజజ× ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇండియా ప్రీమియర్ లీగ్ ను నిర్వహిస్తోంది. ఐపీఎల్ మెయిన్ స్పాన్సర్ గా టాటా సంస్థ వ్యవహరిస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 28వ తేదీన ఆరంభం కాబోతోంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మార్చి 28 నుంచి ఏప్రిల్ 12 తేదీ మధ్య పది వేదికలపై 20 మ్యాచులతో తొలి జాబితాను ఖరారు చేశారు. బెంగళూరు, ముంబై, గౌహతి, న్యూ ఛండీఘర్, లక్నో, కోల్ కతా, చెన్నై, ఢిల్లీ, అహ్మదాబాద్, హైదరాబాద్ వేదికలలో మ్యాచ్ లు నిర్వహిస్తున్నారు. యధావిధిగా వీకెండ్ రోజుల్లో డబల్ హెడ్డర్ మ్యాచులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటల ముప్పై నిమిషాలకు తొలిమ్యాచ్, రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు మరో మ్యాచ్ నిర్వహిస్తారు. ఐపీఎల్ 19వ సీజన్ ఆరంభ మ్యాచ్ బెంగళూరు చిన్నస్వామిస్టే డియం వేదికగా మార్చి 28వ తేదీన శనివారం సాయంత్రం డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు... సన్ రైజర్స్ హైదరాబాద్ తో తలపడబోతోంది. ఐపీఎల్ షెడ్యూల్ ఖరారుతో మ్యాచ్ నిర్వహణ ఏర్పాట్ల పనులు చేపట్టారు. ఐపీఎల్ 2026 సీజన్ రెండో మ్యాచ్ మార్చి 29వ తేదీన ఆదివారం రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు ముంబైలో జరుగుతుంది. వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్, కోల్ కతా నైట్ రైడర్స్ జట్లు తలపడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ మూడో మ్యాచ్ మార్చి 30వ తేదిన సోమవారం గౌహతిలో జరుగుతుంది. బర్సపర క్రికెట్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్ , చెన్నై సూపర్ కింగ్స్ జట్లు పోటీపడుతాయి.ఐపీఎల్ 2026 సీజన్ నాలుగో మ్యాచ్ మార్చి 31వతేదీన మంగళవారం న్యూ ఛండీఘర్ లో జరుగుతుంది. ముల్లన్ పూర్ మహారాజ యాదవింద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ ఐదో మ్యాచ్ ఏప్రిల్ ఒకటో తేదీన బుధవారం లక్నోలో జరుగుతుంది. భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి ఏక్నా క్రికెట్ స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు ఆడుతాయి.ఐపీఎల్ 2026 సీజన్ ఆరో మ్యాచ్ ఏప్రిల్ రెండో తేదీన గురువారం కోలకతాలో జరుగుతుంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్, సన్ రైజర్స్ జట్టు పోటీ పడుతాయి.ఐపీఎల్ 2026 సీజన్ ఏడో మ్యాచ్ ఏప్రిల్ మూడో తేదీన శుక్రవారం చెన్నైలో జరుగుతుంది. చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ జట్లు తల పడుతాయి.

# కేకేఆర్‌లోకి బ్లెస్సింగ్ ముజర్బాని




2026 ఐపీఎల్‌దగ్గర పడుతుండడంతో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ కీలక ప్రకటన చేసింది. పలు కారణాలతో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను వదులుకున్న కేకేఆర్ అతడి రిప్లేస్‌మెంట్‌ను శుక్రవారం అనౌన్స్ చేసింది. రానున్న లీగ్‌లో ముస్తాఫిజుర్ స్థానాన్ని జింబాబ్వే స్టార్ ప్లేయర్ బ్లెస్సింగ్ ముజర్బానితో రిప్లేస్ చేయనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు అతడిని జట్టులోకి ఆహ్వానిస్తూ కోల్‌కతా సోషల్ మీడియాలో ఓ పోస్టు షేర్ చేసింది. 'జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజర్బానితో కేకేఆర్ అగ్రిమెంట్ చేసుకుంది. ఐపీఎల్ 2026 సీజన్‌కు జట్టుతో చేరతాడు. 6 అడుగుల ఎనిమిది అంగుళాలు ఉండే ముజర్బాని జింబాబ్వే తరఫున టీ20 ఫార్మాట్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఇప్పటి దాకా 80 అంతర్జాతీయ టీ20ల్లో 90కిపైగా వికెట్లు తీసి సత్తా చాటాడు. ప్రపంచవ్యాప్తంగా పలు లీగ్‌ల్లో ఆడిన అనుభవం అతడికి ఉంది. అతడి రాకతో మా బౌలింగ్ మరింత పటిష్టంగా మారుతుందని ఆశిస్తున్నాం' అని కేకేఆర్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇంకో 10 రోజుల్లో పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రారంభం కావాల్సి ఉంది. ఈ టోర్నీలో ముజర్బానీ ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టు ఆడాల్సి ఉంది. అయితే ఐపీఎల్‌లో ఆడే అవకాశం రావడంతో అతడు పీఎస్‌ఎల్ నుంచి వైదొలిగాడు. ఐపీఎల్ కోసం పీఎస్‌ఎల్ నుంచి బయటకు వచ్చేసిన రెండో క్రికెటర్‌గా ముజర్బాని నిలిచాడు. గతేడాది ముంబయి ఇండియన్స్ నుంచి పిలుపు రావడంతో సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ కార్బిన్ బాష్ కూడా పీఎస్‌ఎల్ నుంచి వైదొలిగాడు. కాగా, ఇటీవల ముగిసిన టీ20 వరల్డ్‌కప్‌లో ముజర్బాని అద్భుతంగా రాణించాడు. ఆరు మ్యాచ్‌ల్లో ఏకంగా 13 వికెట్లతో సత్తా చాటాడు. దీంతో ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టిన మూడో బౌలర్‌గా షాడ్లీ వాన్ షాల్క్‌విక్‌తో సమంగా ఉన్నాడు. ముఖ్యంగా లీగ్ దశలో ఆస్ట్రేలియాపై జింబాబ్వే విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ మ్యాచ్‌లో ముజర్బానీ నాలుగు వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. దీంతో కేకేఆర్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. 2017లో ముజర్బానీ అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి అతడు 89 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 21.35 యావరేజ్‌తో 106 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో ఇంటర్నేషనల్ టీ20ల్లో జింబాబ్వే తరఫున అత్యధిక వికెట్లు పడగొట్టిన మూడో బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఈ లిస్ట్‌లో అతడికంటే ముందు ఎంగరవ 114 వికెట్లతో టాప్‌లో ఉండగా, సికందర్ రజా (107 వికెట్లు) రెండో స్థానంలో ఉన్నాడు. ఇక 18 టెస్టుల్లో 67 వికెట్లు, 57 వన్డేల్లో 70 వికెట్లు పడగొట్టాడు. ఇక 29ఏళ్ల ముజర్బానీ ఐపీఎల్‌లో ఆడడం ఇదే తొలిసారి. ఇప్పటికే వరల్డ్‌కప్‌లో సత్తా చాటడంతో అతడు తుదిజట్టులో స్థానం దక్కించుకోవడం ఖాయం. ఈ లీగ్‌లో అత్యుత్తమంగా ఆడితే ముజర్బానీ కెరీర్‌కు ఇది టర్నింగ్ పాయింట్‌గా మారే ఛాన్స్ ఉంది. ఇక గతేడాది జరిగిన మినీ వేలంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్‌ను కేకేఆర్ రూ.9.2 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. అయితే ఇటీవల భారత్- బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో ముస్తాఫిజుర్ ఎంపికపై తీవ్ర విమర్శలు వచ్చాయి.

## మాచర్లలో జనసేన 13వ ఆవిర్భావ వేడుకల జోరు.

### – ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి: వకీల్ సాబ్ బత్తుల బాబురావు



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 14.**

: జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మాచర్ల పట్టణంలో పార్టీ శ్రేణులు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని ప్రముఖ న్యాయవాది, జనసేన నాయకుడు వకీల్ సాబ్ బత్తుల బాబురావు ఆధ్వర్యంలో శ్రీశైలం రోడ్డులోని సూర్యకిరణ్ పాఠశాల విద్యార్థుల మధ్య వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నియోజకవర్గ సమన్వయకర్త బూసా రామాంజనేయులు మాట్లాడుతూ.. అధినేత పవన్ కళ్యాణ్ మార్గనిర్దేశంలో జనసేన పార్టీ 13వ వసంతంలోకి అడుగుపెట్టడం సంతోషకరమన్నారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.నిర్వాహకులు, ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు (వకీల్ సాబ్) మాట్లాడుతూ.. అధినేత ఆదేశాల మేరకు హంగూ ఆర్భాటాలకు పోకుండా, విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకున్నామన్నారు. పేదలకు అండగా ఉండటమే జనసేన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ఘనంగా భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో కారంపూడి మండల అధ్యక్షులు కృష్ణ బాబు, మాచర్ల మండల అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు, షరాబ్ అనిల్, కటకం నరేష్, మారబత్తుల రఘువర్మ, నక్షత్రపు అనిల్, బత్తుల శివ మరియు పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## నేనున్నా మీకండగా... మీ శ్రీనన్నా..

**జనసముద్రం న్యూస్, చింతలపూడి ప్రతినిధి మార్చి14**

చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆశయాలకు అనుగుణంగా కూటమి నాయకులు శాఖమూడి శ్రీను మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం...

కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది...

లింగపాలెం మండలం కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన సాయల కాసులమ్మ కుటుంబ సభ్యులను కొత్తపల్లి తె దే పా నాయకులు శాఖమూడి శ్రీను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.

గ్రామంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సాయం చేయడంలో శ్రీనన్నా చేస్తున్న సేవలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లింగపాలెం మండలం లో గల పలు మద్యం దుకాణాలలో దాడుల ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ లు అబ్దుల్ ఖలీల్ ,



**జనసముద్రం న్యూస్, చింతలపూడి ప్రతినిధి మార్చి 14**

ఏలూరు జిల్లా శ్రీ.ఆవులయ్య ఆదేశాల ప్రకారం ఎన్ఫోర్స్మెంట్ సి ఐ ఫణి కుమార్ మరియు ఈ ఎస్ టి ఎఫ్ ఎస్ ఐ మహమ్మద్ ఆరిఫ్ మరియు ఏలూరు స్టేషన్ ఎస్ఐ గౌరీ శంకర్ మరియు చింతలపూడి స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది కలిసి సంయుక్తంగా జాయింట్ రైడ్స్ నాగిరెడ్డి గూడెం, పంతంగలగూడెం, రేచర్ల, తిమ్మిరెడిపల్లి , ప్రగడవరం గ్రామాలలో నాటు సారాయి నేరములు కొరకు దాడులు నిర్వహించి , నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు తో అవగాహన సదస్సు నిర్వహించినారు!

అలాగే లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామము లో పరస సీత అను మహిళ వద్ద నుండి 180 ఎం.ఎల్ పరిమాణం గల (10) డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలు తో పట్టు బడగా, ఆ మహిళ పై కేసు నమోది చేయడమైనది!

అలాగే ఈ రోజు లింగపాలెం మండలం లో గల పలు మద్యం దుకాణాలలో తనిఖీలు నిర్వహించినారు!

ఈ దాడుల లో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ.పి.అశోక్ తెలిపినారు.

## మొర్జంపాడు గ్రామంలో పోలీసుల కార్డన్ సెర్చ్

### తనిఖీల కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల టౌన్ సిఐ వెంకటరమణ



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 14**

పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఐపీఎస్ ఆదేశాల మేరకు గురజాల సబ్ డివిజన్ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మొర్జంపాడు గ్రామంలో దాచేపల్లి సర్కిల్ సీఐ భాస్కర్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలు, 2 కొడవళ్లు, 2 గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. రౌడీషీటర్లు, పాత కేసుల నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మాచర్ల టౌన్ సీఐ వెంకటరమణ, ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం దేవరాంపాడు శ్రీ నేతి మత్స్య అవతార శ్రీవేంకటేశ్వర స్వామిఆలయ తిరునాల్లలో. ఆయుష్ మేగవైద్యశిబిరంబి విశేష స్పందన డాక్టర్ ఆర్ శ్రీనివాస్.



**(జనసముద్రం) (నాయక్)( రాజుపాలెం):**

మండలం,దేవరంపాడు శ్వేంకటేశ్వర స్వామి ఆలయం నందు ఆరోగ్యమేల మేగ ఆయుష్ వైద్య శిబిరం డాక్టర్ ఎం శేఖర్ రాజుఆర్డిడి గారి ఆదేశానుసారం క్యాంపు నిర్వహించబడినది డాక్టర్లు ఆర్ శ్రీనివాస్, స్వర్ణలత. రాజ్యలక్ష్మి. సరళ. కాంచన పద్మావతి వైద్యాధికారి ఆధ్వర్యములో దేవస్థానానికి వచ్చినటువంటి భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరిపడే దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు ఆయుష్ మందులను సుమారుగా 819 మంది ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది మరియు రక్త చాపము మధుమేహం వ్యాధులను జీవనశైలి మార్పులతో ఆహారంలో పీచు పదార్థాలు చిరుధాన్యాలు మరియు ఔషధ మొక్కలతో ప్రదర్శించి వాటి ద్వారా కరపత్రాల ద్వారా పట్టణ సీఐ మరి పోలీసు అధికారులు ద్వారా పోస్టరు ఆయుష్ జీవనశైలి విడుదల చేయించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సురేష్ ఈ ఓ దేవాలయం చైర్మన్ వెంకటేశ్వర్ పోలీస్ అధికారులు జెడ్ పి టి సి, ఏం పి టి సి, ఎం పి పి ,ఈ ఓ పాల్గొన్నారు.

డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్. రాజ్యలక్ష్మి డాక్టర్ సరళ డాక్టర్ కాంచన మరియు సిబ్బంది లక్ష్మీనారాయణ వెంకటరామయ్య , ఎస్ కే జిలాని ,యోగ టీచర్ల వెంకటరమణ రమేష్ కోటేశ్వరమ్మ ముఖ్య హనుమంతరావు నాయక్ పాల్గొన్నారు

## చిన్న వెంకన్న సేవలో నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం ఈవో



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 14 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ,కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయ ఈవో ఎం. విజయ రాజు కుటుంబ సమేతంగా శనివారం ఉదయం ఆలయానికి విచ్చేశారు.

వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా అనంతరం స్వామివారి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు పేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు. ఈవో యర్రం శెట్టి.భద్రాద్రి స్వామి వారి జ్ఞాపికను అందించారు.

## జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసేన జెండా ఎగరేసి కేక్ కట్ చేసినా ఎమ్మెల్యే చిర్రి

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
**జిలుగుమల్లి న్యూస్ మార్చి 14**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలోని స్థానిక గద్దమనగు కాంప్లెక్స్‌లో శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరై జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.

అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి అక్కడికి హాజరైన జనసైనికులకుమరియు నాయకులకు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా కార్యకర్తలు పార్టీ నినాదాలతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపకుడు పవన్ కళ్యాణ్ ప్రజాసేవే లక్ష్యంగా, స్వచ్ఛమైన రాజకీయాల కోసం ఈ పార్టీని స్థాపించారని అన్నారు.

సాధారణ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, యువతకు అవకాశాలు కల్పించడం, సామాజిక న్యాయం కోసం పోరాడడం జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

గత 13 సంవత్సరాలుగా ఎన్నో సవాళ్లు, కష్టాలను



ఎదుర్కొంటూ కూడా జనసేన పార్టీ ప్రజల మద్దతుతో మరింత బలంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలనుఅమలుచేస్తోందనిఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

అలాగే జనసేన పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి



కృషి చేయాలని, జనసేన కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండాలని సూచించారు. పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, చిర్రి శ్రీనివాస్, సరిపల్లి సత్యనారాయణ రాజు, కోలా మధు, కుంజ రమేష్, అమృతపల్లి రవి, రాయి శివాజీ, పేరా బత్తుల డేవిడ్ రాజ్, ఉలవల శివ, బందారు అనిల్, సిరిబత్తుల స్వామి, చామన శేఖర్, నారగాని నరేంద్ర, పాలోజి దుర్గ ప్రసాద్, శేషు, గంధం పద్మారావు, సంకుల రామకృష్ణ, నడిమి నారాయణ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కడపదర్జిపల్లి ఆర్టీసీ బస్సు పునఃప్రారంభం







- జగన్మోహన్‌రాజు కృషితో ఒంటిమిట్ట వయా సర్వీస్ ప్రారంభం
- పల్లెల్లో మహిళల కర్పూర హారతులు రైతులు, విద్యార్థులకు ఉపయుక్తం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్' మార్చి 14:**

కడప నుంచి దర్జీపల్లి వరకు ఒంటిమిట్ట వయా నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసును శనివారం ఘనంగా పునఃప్రారంభించారు.

రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జగన్మోహన్‌రాజు ప్రత్యేక కృషితో ఈ సర్వీస్ మళ్లీ ప్రారంభమైందని నాయకులు తెలిపారు. ఒంటిమిట్ట సర్కిల్ పరిధిలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది.

బస్సును అరటి పిలకలు, మామిడి తోరణాలు, బ్యానర్లు,పార్టీజెండాలతోప్రత్యేకంగాఅలంకరించారు. నాయకులు జెండా ఊపి బస్సును ప్రారంభించగా గ్రామాల్లో మహిళలు పసుపు, కుంకుమలతో కర్పూర హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. పల్లె పల్లెలో మహిళలు సంప్రదాయంగా హారతులు ఇవ్వడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ జగన్మోహన్‌రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలప్రజలకు రవాణా సౌకర్యం అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని అన్నారు.

కడపదర్జిపల్లి మధ్య బస్సు సర్వీస్ పునఃప్రారంభంతో ఒంటిమిట్ట మండలంలోని అనేక గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.

ముఖ్యంగా విద్యార్థులు ప్రతిరోజూ విద్యాసంస్థలకు వెళ్లేందుకు, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, మహిళలు పట్టణాలకు వెళ్లేందుకు ఈ బస్సు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అవసరమైన రవాణాసౌకర్యాలనుకల్పించేందుకు జగన్మోహన్‌రాజు ఎప్పుడూ ముందుండి కృషి చేస్తున్నారని అన్నారు. కడప నుంచి దర్జీపల్లి వరకు ఒంటిమిట్ట వయా బస్సు సర్వీస్ తిరిగి ప్రారంభమవడం వల్ల పలు గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, మహిళలకు ఈ సర్వీస్ ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాజంపేట డిపో మేనేజర్ గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆలూరి. వెంకటసుబ్బయ్య బొబ్బిలి రాయుడు వెంకటరమణ, ఎంపీపీ ప్రతినిధి సాలాబాద్ బుజ్జి, ఎస్.వి. రమణ, ఎంపీటీసీ భాష, మహిమ్, సర్పంచ్ ప్రతినిధి వెంకటరమణ, శ్రీనివాసరెడ్డి, కే. సుబ్బరాయుడు, డాక్టర్ జిలాని, ఎల్లయ్య యాదవ్, మాజీ సర్పంచ్ నర్సింహులు, లక్ష్మిరెడ్డి, సర్పంచ్ లక్ష్మీనరసయ్య, చంద్రపాల్, చిన్నారి, టీ. ఐవారయ్య, బి. శ్రీనివాసులు, శివారెడ్డి, మస్తాన్, వెంకటయ్య, దిలీప్, జై సింహ రెడ్డి, పల్లె రమణ,రవి,రామసుబ్బారెడ్డి,శ్రీనివాసులు, నాగార్జున, రోశయ్య,రాజారెడ్డి,నాగరాజా, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి మందుల షాపులు తనిఖీలు నిర్వహించిన అధికారులు

- తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల ఎమ్మార్వో బి కిరణ్ కుమార్
- మాచర్ల పట్టణ సిఐ వెంకటరమణ
- ఫైర్ విభాగం అధికారులు






**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 14**

పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురజాల రెవిన్యూ డివిజనల్ అధికారి ఆదేశానుసారం శనివారం నాడు మాచర్ల పట్టణంలోని దీపావళి మందుల దుకాణాలలో మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్ మాచర్ల టౌన్ సిఐ వెంకటరమణ ఫైర్ విభాగానికి సంబంధించిన అధికారులు ఉమ్మడిగా తనిఖీలు నిర్వహించారు.

దుకాణాల యొక్క లైసెన్సులను వాటి చెల్లుబాటు కాలం ,పంపిణీ వివరాలు , సీసీ కెమెరాలు అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వినియోగదారుల భద్రత వారు తప్పించుకొనుటకు మార్గాలు , మంటలు ఆర్పేందుకు ఫైర్ ఇంజన్లు రావటానికి పోవటానికి సరైన మార్గాలను మొదలైనవి పరిశీలించారు.

దీపావళి షాప్ నందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిత్యం గమనిస్తూ, అధికారులకు సహకరించాలని తెలిపారు.

ఏ విధంగానైనా అనుకూలం కానీ సంఘటనలు జరగకుండా పూర్తి చర్యలు తీసుకోవాలని దుకాణం దారులకు ఆదేశాలు జారీ చేశారు.

## జాతీయ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన ఏకత్వా విద్యార్థులు

**వీరులపాడు, జనసముద్రం ప్రతినిధి సురేష్ మార్చ్ 14**

వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలో ఏకత్వా సీబీఎస్సీ పాఠశాలకు చెందిన ఉప్పులూరి రామ్ తేజ్, బాణావత్తు చైతన్య, వడ్లమూడి పూజిత జాతీయ స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ బాల, బాలికల పోటీలకు ఎంపికయినట్లు పాఠశాల వ్యాయమ విద్యా విభాగధిపతి విజయ్ కుమార్ గోగులమూడి తెలిపారు ఇటీవల పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లిలో జరిగిన 9వ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ చాటి వీరు ఈ అవకాశం దక్కించుకున్నారని అన్నారు.

ఈ సందర్భంగా ఏకత్వా పాఠశాల డైరెక్టర్లు అమరనేని మనోజ్, సింధు శనివారం క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువు ముఖ్యమైనదే అయినప్పటికీ, క్రీడలు పిల్లల సమగ్ర అభివృద్ధి, పెరుగుదలకు సహాయపడతాయని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం క్రీడలు ఆడటం వల్ల వారికి జట్టుకృషి, నాయకత్వం, జవాబుదారీతనం, ఓర్పు, ఆత్మవిశ్వాసం వంటి జీవిత నైపుణ్యాలను




నేర్పుతుందిమరియుజీవితసవాళ్లను ఎదుర్కొనేందుకు వారిని సిద్ధం చేస్తుంది.



## కన్నాపురం లో అగ్ని ప్రమాదం

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 14,**

ఏలూరు జిల్లా,, కొయ్యలగూడెం మండలం,, కన్నాపురం గ్రామం లో శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగింది.. స్థానికంగా ఉన్న బుట్టాయిగూడెం రోడ్ లో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ లో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి..వెంటనే స్పందించిన పంచాయతీ సెక్రటరీ స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించగా హుటాహుటిన స్థానిక నాయకులు పంచాయతీ సెక్రటరీ వారి సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులని అప్రమత్తం చేసి వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు...సమాచారం అందించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసారు.... విషయం తెలిసిన తక్షణమే పంచాయతీ వారు స్పందించటం తో ఈ ప్రమాదం లో ఎవరికి ఎటువంటి నష్టం జరగలేదు.

# భక్తులతో జనసంద్రముగా మారిన చిన్న వెంకన్న క్షేత్రం



క్యూ కాంప్లెక్స్ లో వేచి ఉన్న భక్తులు.



నిత్య కళ్యాణం లో పాల్గొన్న జంటలు.

**జనసముద్రం న్యూస్ ,మార్చి 14**
**ఏలూరు జిల్లా ,ద్వారక తిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు , ఏకాదశి కావడంతో ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. గోవింద నామాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం, అలివేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్ దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్ కౌంటర్లు, కళ్యాణ కట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు, నిత్య అన్నదానం భక్తులతో రద్దీగా మారాయి. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు. శ్రీవారి నిత్య కళ్యాణంలో 140 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాల శోభను సంతరించుకున్నాయి.


ఆలయ కార్యనిర్వాహణ అధికారి యర్రం శెట్టి భద్రాజి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైనా అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కి విరాళం.

**జనసముద్రం న్యూస్ ,మార్చి 14**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కి శనివారం ఏలూరు వాస్తవ్యులు కేదారి నాగేశ్వరరావు దంపతులు రూ.1,01,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు.

దేవస్థానం ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి విరాళం బ్రాండును అందజేశారు.



దాతలుకు బాండు అందజేస్తున్న ఏఈఓ.

# పసుపులేటి వారి వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో సుగవాసి ప్రసాద్ బాబు ,మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి





**రాయచోటి జనసముద్రం న్యూస్ మార్చ్ 14**

రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డు వద్ద ఉన్న పీసీర్ ఫంక్షన్ హాల్ లో రాయచోటి కొత్తపేట వాస్తవ్యులు పసుపులేటి సుధాకర్ కుమార్తె శ్వేత – మహేష్ బాబు వివాహనిశ్చితార్థం కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు,సుగవాసిప్రసాద్‌బాబు, రాయచోటి తెలుగుదేశం నాయకులు రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి హాజరయ్యారులి. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి ఆనందాన్ని పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విక్టరీ హైస్కూల్ నందు అంగరంగ వైభవంగా.. “సరస్వతీ దేవి పూజ“...!! విద్యార్థుల తల్లిదండ్రులు భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొనడం..!

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 14 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా, రైల్వేకోడూరు స్థానిక విక్టరీ హైస్కూల్ నందు అంగరంగ వైభవంగా విక్టరీ విద్యాసంస్థల యాజమాన్యం విక్టరీ నరసింహారెడ్డి కరస్పాండెంట్, విక్టరీ రామకృష్ణారెడ్డి ప్రిన్సిపాల్, ఆధ్వర్యంలో సరస్వతీ దేవి పూజ నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో విక్టరీ విద్యాసంస్థల అధినేతలు విక్టరీ రామకృష్ణారెడ్డి ప్రిన్సిపాల్, విక్టరీ నరసింహారెడ్డి కరస్పాండెంట్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,10వ తరగతి పరీక్షలకు సిద్ధ మైనా విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...




# కట్టెల పొయ్యలతో అన్నదాన ప్రసాదం తయారీ.





కట్టెల పొయ్యలను ప్రారంభించిన ఈవో.శ్రీవారి అన్న ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 14 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గ్యాస్ కొలత ఏర్పడినప్పటికీ భక్తులకు అందించే అన్నదాన ప్రసాదాన్ని ఆలయ అధికారులు ఎలాంటి అంతరాయం లేకుండా

కొనసాగిస్తున్నారు. గ్యాస్ సరఫరాలో తాత్కాలిక సమస్యలు తలెత్తడంతో ఆలయ అన్నదానం వంటశాలలో శనివారం కట్టెల పొయ్యలను ఏర్పాటు చేసి ఈవో యర్రంశెట్టి భద్రాజి ప్రారంభించి ముందుగా పాలను పొంగించారు . కొంత గ్యాస్ మీద వండారు. అన్నదానం కార్యక్రమం నిరంతరంగా కొనసాగించేందుకు ఆలయ సిబ్బంది ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారు. భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. గ్యాస్ కొరత ఉన్నప్పటికీ భక్తులకు అన్నదాన ప్రసాదం అందించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 329 కేసులు పరిష్కారం. ఎస్ శ్రీనివాస్ కళ్యాణ్ ప్రధాన సివిల్ జడ్జ్ మాచర్ల.




**జనసముద్రం న్యూస్,మార్చి 14**

మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో శనివారం నాడు మాచర్ల కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీనివాస్ కళ్యాణ్ ప్రధాన సివిల్ జడ్జ్ మాచర్ల , మాచర్ల న్యాయవాది వెంకటేశ్వరరావు లోక్ అదాలత్ సభ్యులుగా వ్యవహరించి 329 కేసులను పరిష్కరించారు.

కేసు వివరాలు క్రిమినల్ కేసులు 70 , చెక్ కేసులు 05, భరణం కేసులు 02, ఎక్సైజ్ కేసులు 16, సివిల్ కేసులు 22, ఈపిడబ్ల్యూ కేసులు 51, ముందస్తు రాజీ కేసులు 28 గా తెలిపారు. పరిష్కరించిన మొత్తం కేసుల విలువ రూ .2,13,72,786 అని తెలిపారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

**జనసముద్రం న్యూస్ ,మార్చి 14**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమలలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ద్వారకాతిరుమల మండల పార్టీమండల ప్రెసిడెంట్ దాకారపు నరసింహమూర్తి, టౌన్ ప్రెసిడెంట్ కోట అంజిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ద్వారకాతిరుమల వసంత నగర్ కాలనీలో పార్టీ కార్యాలయం వద్ద జనసేన నాయకులు, వీర మహిళలు, అభిమానులు అందరూ కలిసి జెండాను ఆవిష్కరించారు.జై జనసేన , జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. కేక్ కటింగ్ చేశారు. అనంతరం జనసేన నాయకులు మాట్లాడుతూ... జనసేన పార్టీ 2014 మార్చి 14న పవన్ కళ్యాణ్ స్థాపించారు. పార్టీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ వసంతంలోనికి అడుగుపెడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. పార్టీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడిపనిచేస్తున్నారనివారినిపార్టీగుర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తరగళ్ళ శ్రీనివాస్, కోపల్లి గోపీనాథ్ వెంకటకృష్ణాపురం సొసైటీ చైర్మన్ అద్దంకి రామచంద్రశేఖర్, ద్వారకా తిరుమల టౌన్ వీర మహిళా విభాగం మనుబోలు అరుణ్ కుమారి, జిత్తుగా శ్రీనివాస్ , చిలుకూరి ఫణి ,మండలంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ,వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# దివ్యంగుల, వయోవృద్ధుల కొరకు సహాయ పరికరాల గుర్తింపు శిభిరం..!!

- **చిట్వేలు మండలం మరియు పెనగలూరు మండలం లోని వికలాంగులు దాదాపుగా 300 మంది సెంట్రల్ టీము కి సంబంధించిన సంబంధించిన డాక్టర్ వద్ద చెకప్ చేయించుకోవడం జరిగినది..!!**

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్**
**మార్చి 14 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో చిట్వేలు మండలం లో వికలాంగుల చెకప్ కార్యక్రమం ను తెలుగు దేశం రాష్ట్ర సంస్కృతి వ్యవహారల డైరెక్టర్ ఆధ్వర్యంలో నో, వారితో పాటు సుబ్బారాయుడు (లారీ ల )మరియు చిట్వేల్ పీహెచ్సీ డాక్టర్ శివప్రసాద్ గౌడ్, డాక్టర్ సల్మా, పెనగాలూరు పీహెచ్సీ డాక్టర్ ఎస్ తావుషీఫ్ ,



చిట్వేల్ ఎండిఓ శ్రీనివాసులు పెనగాలూరు ఎండిఓ విజయరావ్‌కలిసిఈ కార్యక్రమం ను ప్రారంభిచారు.

చిట్వేల్ మండలం మరియు పెనగాలూరు మండలం లోని వికలాంగులు దాదాపుగా 300 మందివరకు చిట్వేల్ లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో కి వచ్చిన వారిని సెంట్రల్ టీమ్ కీ సంభందించిన డాక్టర్ వద్ద చెకప్ చేయించుకొనన్నా రు. అర్హులైన వికలాంగుల కు ఆన్లైన్ లో వారికీ అవసరం ఐనటువంటి సామాగ్రిని ఇవ్వటానికి, అనగా నడవలేనివారికే ట్రై సైకిల్, చేతి కర్రలు, వాకింగ్ స్టాండ్ లు మొదలైనవి ఇవ్వడానికి ఆన్లైన్ లో రెఫెర్ చేసినారు. దాదాపుగా 300 మందికి పైగా వచ్చినవారికి టి మరియు బిస్కూట్స్ ఆరెంజ్మెంట్ చేయడం జరిగింది.

మరియు చిట్వేల్ పీహెచ్సీ క్యాంపు నిర్వహించడం కూడా జరిగింది. కార్యక్రమం లో చిట్వేల్ పీహెచ్సీ స్టాఫ్ మరియు పెనగలు పీహెచ్సీ స్టాఫ్ పాల్గొన్నారు.

# మాటిచ్చారు.. మూడోరోజే అందించారు..!

- **జూలకంటి ధాత్రుత్వానికి రోగులు అభినందనలు..!**
- **సొంత నిధులతో ప్రభుత్వాసుపత్రిలో తాగునీరు ఏర్పాటు**

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 14**

మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో ఈనెల 12న శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆసుపత్రిలో తాగునీటికి ఇబ్బందిగా పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకురాగా.., స్పందించిన జూలకంటి త్వరలో వాటర్ డిస్పాంచర్స్ ను అందజేస్తానని హామీ ఇచ్చారు.

హామీఇచ్చినరెండురోజుల్లోనే వాటిని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ మాచర్ల వాసుకు వాటిని అందజేశారు. దాదాపు రూ. లక్ష విలువ చేసే 6 పరికరాలు సోమవారంనుంచిరోగులకు,ప్రజలకుఅందబాటులోకి వస్తాయని ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ మాచర్ల వాసు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ..,

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి, వేసవి దాహార్తిని దృష్టిలో ఉంచుకుని ఇంత త్వరగా మిని వాటర్ డిస్పాంచర్స్ ను అందజేయడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలానే ప్రజారోగ్యానికి పెద్దపీట వేసేలా ప్రభుత్వాసుపత్రిని అన్నీవిధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. అలానే వంద పడకల ప్రభుత్వాసుపత్రిగా అప్ గ్రేడ్ చేసేందుకు నిరంతరం ఆయన శ్రమిస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు




నాయుడు దృష్టిలో ఈ అంశం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఆసుపత్రిలో తాగునీటిని అత్యవసరంగా ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి వైద్యులు, అభివృద్ధి కమిటి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# హెల్మెట్ లేకపోతే జరిమానా కాదు మీ ప్రాణ రక్షణే ముఖ్యం అని చింతల పూడి ఎస్ఐ సతీష్ కుమార్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ నిర్వహించినారు.

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి14**

జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ మరియు జంగారెడ్డిగూడెం ఏఎస్పీ శ్రీమతి సుస్మిత ఆర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, చింతలపూడి సీఐ శ్రీ క్రాంతి కుమార్ యొక్క ఆధ్వర్యంలో ఎస్ఐ సతీష్ కుమార్ మరియు సిబ్బంది కలిసి రహదారి భద్రతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.

జరిమానా వద్దు హెల్మెట్ విక్రయం ముద్దు, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు జరిమానా విధించ కుండా, అక్కడి కక్కడే వారిచే హెల్మెట్లు కొనుగోలు చేయించి ప్రాణ రక్షణపై అవగాహన కల్పించారు.



రోడ్డు ప్రమాదాల్లో యువత ఎక్కువగా ప్రాణాలు కోల్పో తున్నారని, హెల్మెట్ ధరించడం ద్వారా సురక్షితంగాగమ్యస్థానాలకుచేరుకోవచ్చనిఅధికారులు సూచించారు.

వేగం వద్దు ప్రాణం ముద్దు అనే నినాదాన్ని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం బాధ్యతగా భావించాలని కోరారు.

ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించండి.

అతివేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్‌ను వీడండి.

మీ ప్రయాణం సురక్షితం మీ కుటుంబం పదిలం అని చింతలపూడి ఎస్ఐ సతీష్ కుమార్ తెలియ చేసినారు

# క్యాంపస్ ఇంటర్వ్యూల్లో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థుల ఎంపిక.

## రొస్సెల్ టెక్‌సిస్ డ్రైవ్‌లో 25మంది విద్యార్థులకు ఉద్యోగాలు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి**
**సుబ్రహ్మణ్యం. మార్చి.14.**

ప్రముఖ ఏరోస్పేస్, డిఫెన్స్ ఇంజినీరింగ్, భారతీయ టెక్నాలజీ సంస్థ రొస్సెల్ టెక్‌సిస్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో క్యాంపస్ నియామకడ్రైవ్ నిర్వహించబడింది. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలు గుడ్లవల్లేరు ఎ ఎ ఎన్ ఎమ్ అండ్ వి వి ఆర్ ఎస్ ఆర్ పాలిటెక్నిక్‌లో ఈ నెల 11వ తేదీ నుండి 13వరకు జరిగింది. గుడ్లవల్లేరు పరిసర ప్రాంతాల పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహించిన ఈ నియామక ప్రక్రియలో గుడ్లవల్లేరు పరిసర ప్రాంతాలలోని పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ డ్రైవ్‌లో 31మంది విద్యార్థులు వార్షిక ఆదాయం రూ.3లక్షలతో ఉద్యోగాలను సాధించారు. ఉద్యోగాలు సాధించిన వారిలో ఆరుగురు విద్యార్థులు నందమూరు శ్రీ వాసవి పాలిటెక్నిక్ వారు కాగా మిగిలిన 25మంది విద్యార్థులు గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కళాశాలకు చెందినవారే కావడం విశేషం. విద్యార్థులు ఈ కొలువులు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.

**ఈ సందర్భంగా ఎన్. రాజశేఖర్ మాట్లాడుతూ**

రొస్సెల్ టెక్స్ స్ లిమిటెడ్ భారతదేశానికి చెందిన ప్రముఖ ఏరోస్పేస్ డిఫెన్సె ఇంజనీరింగ్ మరియు మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థ. ఈ కంపెనీ ప్రధానంగా




విమానాల కోసం ఎలక్ట్రికల్ వైర్లు మరియు కేబుల్ సిస్టమ్స్‌తయారీ,ఎలక్ట్రానిక్‌మరియుఎలెక్ట్రోమెకానికల్ అసెంబ్లీలు అభివద్ధి, ఇంజినీరింగ్ డిజైన్, టెస్టింగ్ సేవలు, ఏరోస్పేస్, డిఫెన్స్ పరికరాలకు సపోర్ట్, రక్షణ రంగాలకు అవసరమైన ఎలక్ట్రానిక్, ఎలెక్ట్రో మెకానికల్ వ్యవస్థలను డిజైన్ చేసి తరయారుచేస్తుందన్నారు. ఇటువంటి అత్యున్నత కంపెనీలో తమ విద్యార్థులు కొలువులు సాధించడం తమ పాలిటెక్నిక్‌కు గర్వకారణమన్నారు. విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరు చుకుంటూ ఇలాంటి అవకాశాలను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.

అలాగే విద్యార్థుల విజయానికి సహకరించిన అధ్యాపక బందానికి అభినందనలు తెలిపారు.

కొలువులు సాధించిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులను, ఈ ప్రాంగణ ఎంపికలు జరగడానికి ముఖ్య కారకులైన ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్స్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఎమ్.వినయ్, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించిన విభాగాధిపతులు, అధ్యాపకులను యాజమాన్య సభ్యులు చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణరావు,కోసెక్రటరీఅండ్ కరెస్పాండెంట్ వల్లూరుపల్లి రామకష్ణ, ప్రిన్సిపాల్ రాజశేఖర్, మెంటార్ ఎన్.ఎస్.ఎస్.వి.రామాంజనేయులు, అధ్యాపకులు అభినందించారు.

# గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు అకాల మరణం

**గోకవరం జనసముద్రం న్యూస్ మార్చి 14.**

గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతుపండు అకాల మరణం పొందారు. కుటుంబ సభ్యులతో పాటు, గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులు శోక సముద్రంలో మునిగారు. శక్రవారం రాత్రి ఆయన గుండెపోటు తో కన్నుమూశారు.

పదిమందికి ఉపయోగపడాలనే తపన,సామాజిక స్పృహ కలిగిన పండు తాను మరణించినా తన ఆలోచనలను సజీవంగా ఉండేటట్టు చారిత్రకమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

తన మరణానంతరం వైద్య విద్యార్థుల పరిశోధన కోసం జీఎస్ఎల్ మెడికల్ కాలేజ్ కి అప్పగించాలని గతంలో కోరారు. ఆయన చివరి కోరిక మేరకు పండు భౌతిక కాయాన్ని రాజానగరం జీఎస్ఎల్ మెడికల్ కళాశాలకు కుటుంబ సభ్యులు, ప్రెస్ క్లబ్ వారు తరలించారు. తన ఆశయాన్ని పలువురు ప్రశంసించారు. 20 సంవత్సరాల సుదీర్ఘంగా



పత్రికా రంగంలో సేవలు అందించిన పండు గోకవరంలో ప్రెస్ క్లబ్ స్థాపనకు ఎనలేని కృషి చేశారు. కొంతమంది సభ్యులను కలుపుకొని ప్రెస్ క్లబ్ రూపకల్పనతో పాటు, తన ఆలోచనలను ప్రగతి పదంలో నడిపించారు. ఆయన అకాల మరణంతో పండు కుటుంబ సభ్యులకే కాకుండా, గోకవరం ప్రెస్ క్లబ్ పెద్ద దిక్కును కోల్పోవడం జరిగింది. పండు పార్థివ దేహాన్ని చూసేందుకు వందలాదిగా



ఆయన స్వగృహానికి జనం వచ్చారు.
జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు, గోకవరం సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు దాసరి తమ్మన దొర, మాజీ జెడ్పిటిసి వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుల్లా ఏడుకొండలు తదితరులు ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. పండు అకాలమరణం ప్రెస్ క్లబ్ కు తీరని లోటని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కర్రి శివ రామకృష్ణ భావోద్వేగానికి గురయ్యారు.

# ఓబిలి వెంకటరెడ్డి 2,వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక అన్న సంతర్పణం అన్నదానం



**రైల్వే కోడూరు,జనసముద్రం,న్యూస్ మార్చి,14**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదురు వీధి నివాసులు వాస్తవ్యులు పెద్దలు కీర్తిశేషులు ఓబిలి వెంకట రెడ్డి గారి రెండవ వర్ధంతి సందర్భంగా వారి తండ్రి ఓబిలి నాన్ రెడ్డి, కీర్తిశేషులు ఓబిలి వెంకటరెడ్డి శ్రీమతి ధర్మపత్ని ఓబిలి శాంతమ్మ, మేనకోడలు వత్తలూరు.
ఆశాలత, మేనల్లుళ్ళు వత్తలూరు.వినోద్ కుమార్ రెడ్డి, వత్తలూరు మధుసూదన్ రెడ్డి, మొదలగువారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ప్రత్యేక అన్నదానం అన్నసంతర్పణం14.03.2026 న చేసి అందరి ఆకలి తీర్చారు ఆ దారిన వెళ్లే చిరు వ్యాపారులు బాటసారులు పాదచారులు ఆకలి తీర్చుకొను గొప్ప అవకాశాన్ని మాన్యశ్రీ అంతర్జాతీయ, జాతీయ, స్థాయి,రాష్ట్రస్థాయి,104అవార్డులగ్రహీత జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు, ఏ పి పి టి డి డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం స్వామి జీవనజ్యోతి ఆనంద నిలయంఆశ్రమం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్ జీవనజ్యోతి ఆనంద నిలయం రాష్ట్ర గౌరవ
అధ్యక్షులు అరుణ రెడ్డి ప్రత్యేకంగా కల్పించి ఒక ప్రత్యేక ప్రకటనలో పత్రికారంగానికి తెలిపారు

# మాచర్లలో జనసేన నేత బత్తుల బాబురావు (వకీల్ సాబ్) ఆధ్వర్యంలో...

**- ఘనంగా జరిగిన జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలు**
**- సూర్య కిరణ్ స్కూల్ విద్యార్థులతో కలిసి కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం**

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి14 ;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణ జననేత బత్తుల బాబురావు (వకీల్ సాబ్) ఆధ్వర్యంలో శనివారం రోజు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామం, పట్టణంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరపాలని నిర్ణయించారు. అందులో భాగంగా మాచర్ల పట్టణంలో ప్రముఖ న్యాయవాది, జనసేన నేత వకీల్ సాబ్ బత్తుల బాబురావు ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని, శ్రీశైలం రోడ్లో గల సూర్యకిరణ్ పాఠశాలలోని విద్యార్థుల సమక్షంలో జనసేన ఆవిర్భావ దినోత్సవం కేక్ కట్ చేసి, విద్యార్థులకు పంచిపెట్టారు, అనంతరం విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల నియోజకవర్గం జనసేన సమన్వయకర్త బూసా రామాంజనేయులు పాల్గొని జనసేన కేక్ కట్ చేశారు.
ఈ కార్యక్రమంలో కారంపూడి మండల అధ్యక్షులు కృష్ణ బాబు, మాచర్ల మండల అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు, షరాబ్ అనిల్, కటకం నరేష్, మారబత్తుల రఘువర్మ, నక్షత్రపు అనిల్, బత్తుల శివ జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారని తెలియజేశారు.





# సి.ఐ.ఆధ్వర్యంలో గ్లూకోజ్ ప్యాకెట్లు, మాస్కుల పంపిణీ

## ప్రజలు అత్యవసరం అయితేనే తప్ప బయటకి రా వద్దని సి. ఐ. సూచన

**జనసముద్రం న్యూస్ జమ్మికుంట (టౌన్) ప్రతినిధి: మార్చి14**

జమ్మికుంట (టౌన్) ఇన్స్పెక్టర్ ఎస్. రామకృష్ణ గౌడ్ వేసవికాలం లో తమ సిబ్బంది డిహైడ్రేట్ కాకుండా ఉండడానికి తమ పోలీస్ శాఖ లో అందరికీ శనివారం రోజున మాస్కులు మరియు ఎనర్జీ కోసం గ్లూకోస్ ప్యాకెట్స్ అందజేసారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు,ఎండల దృష్ట్యా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



అత్యవసరం అయితేనే తప్ప ప్రజలు బయటికి




రావద్దని గుర్తు చేశారు.

# సీసీ కెమెరా నిఘానేత్రంలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

## మొదటి రోజున ఒక విద్యార్థి గైర్హాజర్

**జనసముద్రంన్యూస్,జమ్మికుంట (టౌన్) ప్రతినిధి: మార్చి14**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం రోజున పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. కరీంనగర్ జిల్లాలోని ఉమ్మడి జమ్మికుంట మండల కేంద్రంలో ప్రశాంతంగా ప్రారంభమైనవి.
జమ్మికుంట మండల కేంద్రంలో ఐదు పరీక్షా కేంద్రాలు, వావిలాలలో ఒక పరీక్షా కేంద్రం ఏర్పాట్లు చేయడం జరిగింది.
అదేవిధంగా ఇల్లందకుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట మరియు టేకుర్తి మోడల్ స్కూల్ పాఠశాలలో కూడా పరీక్షా కేంద్రాలు ఏర్పాట్లు చేసిన విషయం విధితమే.



శనివారం రోజున తెలుగు పరీక్ష నిర్వహించడం జరిగింది. జమ్మికుంటలో ఒక విద్యార్థి తెలుగు పరీక్షకు ఆబ్సెంట్ (గైర్హాజర్) అయినట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.



సీసీ కెమెరా నిఘా నేత్రాలలో పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ (సి.యస్) కొండపాక తిరుపతి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు.

# రానున్న ఎన్నికల్లో వాడ వాడలా జనసేన పార్టీ జెండా రెపరెపలాడుతుంది

**జనసముద్రం న్యూస్,మార్చి14**

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం
సందర్భంగా అశ్వారావుపేట అమ్మ సేవా సదన్ (వృద్ధాశ్రమం)లోజనసేననాయకురాలుముయ్యబోయి ౦న ఉమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గంలో జనసేన




పార్టీ జెండా వాడ వాడల రెపరెపలాడుతుందన్నారు. పార్టీని బలోపేతం చేసి కార్యకర్తలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. సభ్యత నమోదు కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు వేముల కార్తీక్ సారథ్యంలో శర వేగంగా దూసుకుపోతుందని తెలిపారు.
సభ్యత్వ లక్ష సాధనకు తమ వంతు సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మల పోసి, రామకృష్ణ, పమిడి ప్రసాద్, భాను తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాచర్లలో ఇఫ్తార్ విందు.!



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 14**

పట్టణంలోని జెండా చెట్టు వద్దనున్న ముస్లిం షాదీఖానాలో పవిత్ర రంజాన్ మాస పర్వదినాలను పురస్కరించుకుని ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదర్లకు శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఇవ్వనున్నారు. కావున ఈ కార్యక్రమానికి ముస్లిం సోదర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి, ఇఫ్తార్ విందును స్వీకరించాలని శనివారం శాసన సభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో కోరింది.

# గ్రామాల్లో ముమ్మరంగా ఇంటిపన్ను వసూళ్ల నిర్వహణ.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం మార్చి.14.**

మండలంలోని గ్రామాల్లో ఇంటిపన్ను వసూళ్లను ముమ్మరంగా నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు. శనివారం మండలంలోని కౌతవరం, కూరాడ, వడ్లమన్నాడు, డోకిపర్రు, గుడ్లవల్లేరు గ్రామాలలో హౌస్ ట్యాక్స్ వసూళ్లపై పరిశీలన నిర్వహించారు. గ్రామ పంచాయతీలలో హౌస్ ట్యాక్స్ వసూళ్లు ఎలా జరుగుతున్నాయో స్వయంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌస్ ట్యాక్స్ వసూళ్లతో గ్రామ పంచాయతీల ఆదాయం పెరగడానికి దోహదమవుతాయని పేర్కొన్నారు. పెండింగ్ బకాయిలను త్వరితగతిన వసూలు చేసి గ్రామాభివద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి సూచించారు.
ఈ వసూళ్లకు తమ ఉద్యోగులకు ప్రజలు సహకరించి ఆయా గ్రామాల అభివద్ధిలో తాము కూడా భాగస్వాములు కావాలని ఎంపీడీఓ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. గ్రామ కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, బలగం వెంకటరమణ, ఫణిదీప్, నాగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలచెరువు జెడ్పిహెచ్ఎస్‌లో ప్రతిభావంతులైన 10వ తరగతి విద్యార్థులకు నగదు బహుమతులు

**తుమ్మలచెరువు మార్చి 14 (జనసముద్రం న్యూస్)**

తర్లపాడు మండలం తుమ్మలచెరువు గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్, సామాజికవేత్త డాక్టర్ షేక్ మహబూబ్ వలి సందర్శించారు.
ఈ సందర్భంగా 202526 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించే విద్యార్థులను ప్రోత్సహించేందుకునగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. మొదటి స్థానం సాధించిన విద్యార్థికి రూ.10,000, రెండవ స్థానానికి రూ.6,000, మూడవ స్థానానికిరూ.4,000బహుమతిగాఇస్తామనిప్రకటించారు .విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,



ఉపాధ్యాయులు, నాన్–టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.
సామాజిక సేవలో డాక్టర్ మహబూబ్ వలి చేస్తున్న సేవలను పలువురు అభినందించారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ సంస్థలలో బాధ్యతలు నిర్వహిస్తూ ఇప్పటివరకు 114 అవార్డులు అందుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాల రాట స్థాపన పూజలు

## కొయ్యలగూడెం శ్రీరామ్ నగర్ లో పందిరి రాట స్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 14,**

ఏలూరుజిల్లా, కొయ్యలగూడెంమండలం, శ్రీరామనవమి పురస్కరించుకొని వాటర్ ట్యాంక్ శ్రీ రామ్ నగర్ రామాలయం వద్ద పందిరి రాటస్థాపన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం పందిరి రాట స్థాపనకు సంబంధించిన పూజలు బ్రహ్మశ్రీ అని పెద్ది వెంకట నరసింహ శర్మ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల 27వ తేదీ నుంచి శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలో 9వ వార్డు, పరింపూడి రామాలయాలవద్ద నవమి ఏర్పాట్లకు కమిటీ పర్యవేక్షణలో పనులు ప్రారంభం అయ్యాయి. తూర్పు పేట రామాలయం వద్ద ఉగాది నుంచి నవమికి సంబంధించిన కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# అగ్ని ప్రమాదంలో పాన్ షాప్ దగ్ధం



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 14,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, ఈవిడి పాలెం లో దగ్ధం అయిన పాన్ షాప్, ఏడువాడల పాలెం గ్రామంలో 13వ తేదీ అర్ధరాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో పాన్ షాపు దగ్ధం అయ్యింది. దొండపాటి రాజు కి చెందిన పాన్ షాపును ఎవరో కావాలని నిప్పు పెట్టినట్లు అనుమానిస్తున్నారు. దీనివల్ల సుమారు 1,50,000 ఆస్తి నష్టం సంభవించిందని రాజు వాపోయాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గడప గడపకు సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి :

## పల్నాడు జిల్లా సీపిఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, మార్చి14;**

సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు గడప గడపకు సిపిఐ ఆధ్వర్యంలో నర్సరావుపేట పట్టణంలోని 18వ వార్డులో విరాళాలు స్వీకరించడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు అయిన సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ 18వ వార్డులో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ కార్యవర్గ సభ్యులు కోయ శ్రీనివాస్, సూర్య వెంకటేశు, సుబ్బారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్సీకి ఆధునిక పరికరాలు బహుకరణ

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 14,**



ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, బయ్యనగూడెం పిహెచ్సికి రోగుల సౌకర్యార్థం ఆధునిక పరికరాలను బహుకరించారు.
జంగారెడ్డిగూడెంకి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయురాలు సొలస రాజకుమారి దాతృత్వంతో సుమారు లక్ష రూపాయలు విలువైన, ఆధునిక వైద్య పరికరాలు శుక్రవారం హాస్పిటల్ లో ప్రారంభించారు. ఆరోగ్యకేంద్రానికి వచ్చే రోగులకు అత్యవసర సేవలు అందించే ఇన్ఫ్యూషన్, మల్టీ పారమీటర్ వంటి ఆధునిక వైద్య పరికరాలు దానం చేసిన రాజేశ్వరిగారు ఎంతోమందికి స్ఫూర్తి దాయకం అని వైద్యధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. వైద్య పరికరాలు ఆపత్కాలంలో, ఎమర్జెన్సీ సేవలు అందించటానికి ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో బయ్యనగూడెం సొసైటీ అధ్యక్షులు మద్దు బాల నాగేశ్వరావు, ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్ సుబ్రహ్మణ్యం. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం..!!

## యాదగిరిగుట్ట రెడ్డి సంక్షేమ సంఘం ఫంక్షన్ హాల్లో ఘనంగా సమావేశం జరగడం..!





**తిరుపతి జిల్లా ఇన్చార్జి, మార్చ్ 14 జనసముద్రం న్యూస్**

యాదగిరిగుట్ట లో రెడ్డి సంక్షేమ సంఘం ఫంక్షన్ హాల్ తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది..

తెలంగాణకుచెందినప్రముఖ మహిళా నాయకురాలు, సామాజిక కార్యకర్త మరియు కవయిత్రి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి మాట్లాడుతూ...

తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండారు రాం ప్రసాద్ రావుకు , స్టేజీపై ఉన్న పెద్దలందరికీ,

ఈ సభకు విచ్చేసిన సంఘ సభ్యులందరికీ,

మీడియా మిత్రులకు, పత్రికా విలేకరులకు

పేరు పేరున నా హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతూ

నా పేరు మంజుల పత్తిపాటి.

నేను గతంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పనిచేశాను, ముందుగా ఒక విషయం చెప్పుకోవాలి నేను ఒక కరణం ముద్దుబిడ్డను అని చెప్పుకోవడం నాకు గర్వకారణం, ఈ సమావేశం సాధారణ సమావేశం కాదు.

ఇది మన చరిత్రను గుర్తు చేసే సమావేశం అని అన్నారు.

ఒకప్పుడు గ్రామ గుండెల్లో వెలుగులు వెలిగించిన చేతులు మనవి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన అడుగులు మనవి, న్యాయం చెప్పిన స్వరం మనది.

కానీ ఈ రోజు పరిస్థితి ఏమిటి? గ్రామాల్లో మనకు ఉన్న పరపతి తగ్గిపోయింది.

కొన్ని చోట్ల అవమానాలు కూడా ఎదుర్కొంటున్నాం అని అన్నారు. ఒకప్పుడు పులిలా జీవించిన మనం, ఇప్పుడు పిల్లిలా బ్రతుకుతున్న పరిస్థితి వచ్చింది.దానికి ప్రధాన కారణం ఏమిటంటే మన మధ్య ఐక్యత లేకపోవడం. మనలో చాలా మందిలో ఒక భావన పెరిగింది "నేను లాభపడకపోయినా పర్వాలేదు, నా పక్కవాడు లాభపడకూడదు" అనే భావన. ఈ భావనతో మన సమాజం ముందుకు వెళ్లదు.

ఒకరి బాధ అందరి బాధ కావాలి. ఒకరి విజయం అందరి విజయం కావాలి.

అప్పుడే మన సమాజం బలపడుతుంది, అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.

ఈ సమావేశం కేవలం మన కోసం కాదు.మన తర్వాతి తరం మనలాగే కష్టాలు పడకూడదనే సంకల్పంతో జరుగుతున్న సమావేశం అని నేను భావిస్తున్నాను.

మనము విడిపోయితే

మనుచరిత్ర మసకబారుతుంది.

మనము కలిస్తే

మన చరిత్ర మళ్లీ ప్రకాశిస్తుంది.

ఒక మహిళగా నేను చెప్పేది ఒక్కటే ఇంటిని నిలబెట్టేది మహిళ అయితే,మన సమాజాన్ని నిలబెట్టేది ఐక్యత.అందుకే మన చేతులు మళ్లీ కలవాలి.మన స్వరం మళ్లీ గర్జించాలి అని పిలుపునిచ్చారు.

మన మధ్య దూరం పెరుగుతుందని,

మన గౌరవం మెల్లగా తగ్గిపోతుందని గ్రహించిన మన అందరి ప్రియమైన బంధువు,బండారు రాం ప్రసాద్ రావు ,ఈ సమావేశం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం.

వారి కృషి వల్లనే మనం అందరం ఒకే వేదికపై కలిసే అవకాశం వచ్చింది. అందుకు వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ

నా మాటలను ఇక్కడ ముగిస్తున్నాను అని

జై హిందూ! జై తెలంగాణ! అంటూ ముగించారు

ఈ కార్యక్రమంలో చకిలం అనిల్ కుమార్, చందుపట్ల వెంకటేశ్వర రావు కరణం నాయకులు అందరూ పాల్గొన్నారు

## క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ

## మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి మండల కేంద్రంలో వివిధ కార్యక్రమాల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు మరియు మండల ఉన్నతాధికారుల సమీక్ష సమావేశానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరై రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామాల వారీగా మంజూరైన ఉపాధి హామీ సీసీ రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాలు, మహిళా సంఘ భవనాలను తొందరగా పూర్తి చేయాలని కోరారు. రాబోవు రోజుల్లో కూడా మండలానికి అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మండలంలోని 60 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసి



చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినకందులకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు







## కన్నాపురంలో డ్రంక్ అండ్ డ్రైవ్

## కొయ్యలగూడెం మండలం కన్నాపురంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు.




**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 14,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామం, పులిరామన్నగూడెం రోడ్డు లో శనివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు, ఎస్ ఐ వి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలవరం బుట్టాయిగూడెం కొయ్యలగూడెం మెయిన్ రోడ్లపై వాహనదారులకి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.

ఈ నేపథ్యంలో 9 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించమని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి.చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## నీలకంఠరావుపేటలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి




**రామాపురం,జనసముద్రం న్యూస్,మార్చి 14**

రామాపురం మండలం నీలకంటారావుపేట లో శనివారం పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, సానుభూతి పరుల కుటుంబాలను స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు.


నీలకంటారావుపేటకు చెందిన వేర్వేరు ప్రమాదాలలో గాయపడిన ఖాజా హుసేన్, అక్బర్,శంషాద్,షఫీ ల నివాసాలకు ఆయన వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.

వారు త్వరితగతిన ఆరోగ్యవంతులవ్వాలని ఆయన ఆకాంక్షించారు.అలాగే చెన్నూరు అబ్దుల్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.

గ్రామస్తులతో ఆయన ఆత్మీయ , ప్రేమానురాగాలతో మనేకమై అందరినీ పేరుపేరునా పలకరించారు.వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు.పార్టీని మరింత బలోపేతం చేసుకుందామని ఆయన కార్యకర్తలు, నాయకులకు సూచించారు.

## మాచర్లలో ఉద్రిక్తత

## దుర్గారావు స్కార్పియో పై వైసిపి దుండగులు దాడి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 13;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో 12-3- 2026 గురువారం రాత్రి 7:00 గంటలకు ఈ సంఘటన జరిగింది.

**వివరాల్లోకి వెళితే..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు స్కార్పియో కారును రాళ్లతో పగలగొట్టడం జరిగింది.

ఇదేవిధంగా 2022 డిసెంబర్ 16వ తేదీన కూడా కొమర దుర్గారావు స్కార్పియో కారును "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం సమయంలో వైసిపి దుండగులు మాచర్ల టౌన్ లో నడిరోడ్డులో పగలగొట్టి తగలబెట్టిన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనుక ఎవరి హస్తం ఉన్నాగాని వదిలే ప్రసక్తి లేదు అని, ఎంతమంది ఉన్నా గాని వారిని చట్టపరంగా శిక్షిస్తామని తెలియజేశారు. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

## ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగా కానుకలు,

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,




**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 14, 2026:**

రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం బాబు క్యాంపు జామా మసీదులో మంచిర్యాల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, బెల్లంపల్లి మండల తహసిల్దార్ శ్రీనివాస్, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ స్వాతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు.

నియోజకవర్గానికి 3 లక్షల రూపాయలు కేటాయించి 750 తోఫా కిట్లను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులకు కానుకలు అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ గ్రామశీ లో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఇల్యాస్ మహమ్మద్



**యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం న్యూస్ :**

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామం లో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా యువ నాయకుడు ఇల్యాస్ మహమ్మద్ గారి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ప్రతి సంవత్సరం లాగా ఈ సారి కూడా రంజాన్ తోఫా అందజేయడం చాల సంతోషం ఉంది అని తెలిపారు పవిత్ర రంజాన్ మాసం లో అందరు నిష్ట తో ఉపవాసం ఉండి భగవంతు ని అందరు క్షేమం గా ఉండాలి అని కోరమన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకాల శ్రీను సీనియర్ మైనారిటీ నాయకులు షరీఫ్ గ్రామ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు,మజీద్ కమిటీ ప్రెసిడెంట్ అహ్మద్,కాంగ్రెస్ నాయకులు జుబైర్, మహేందర్ తదితరులు పాల్గున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram